

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

స్వయం శక్తితో రక్షణ



సంపుటి : 14 | సంచిక : 136 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 16-05-2026 | పేజీలు :12 | వెల :03/-


# సినీ మహిళా కళాకారుల రక్షణకు 'మన ఫిలిం ఛాంబర్' నడుం

## రాయలసీమ జోన్ 'యాంటీ కమిట్మెంట్' ప్రెసిడెంట్‌గా డాక్టర్ చంద్రకళ బాయ్ నియామకం

**వెండితెరపై రాణించాలనే ఆకాంక్షతో వచ్చే మహిళా కళాకారుల రక్షణే ధ్యేయంగా "మన ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్స్" సంచలన నిర్ణయం తీసుకుంది. సినీ పరిశ్రమలో మహిళలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు, వారికి నైతిక మరియు చట్టపరమైన అండగా నిలిచేందుకు ప్రత్యేకంగా 'యాంటీ కమిట్మెంట్' కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది.కీలక నియామకం: సంస్థ చైర్మన్ డాక్టర్ రాజేంద్ర.యల మార్గదర్శకత్వంలో, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మాదాల నాగూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో.. సుదీర్ఘకాలంగా మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తున్న సామాజిక సేవకురాలు డాక్టర్ జబాడే చంద్రకళ బాయ్ వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాయలసీమ జోన్ యాంటీ కమిట్మెంట్ ప్రెసిడెంట్ గా నియమించారు.**



మహిళల సమస్యల పరిష్కారంలో ఆమెకున్న అపార అనుభవాన్ని గుర్తించి కమిటీ ఈ కీలక బాధ్యతను అప్పగించింది.

**వేధింపులకు తావులేదు - కమిటీ హెచ్చరిక:**

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. సినీ రంగంలో 'కమిట్మెంట్' పేరుతో ఎవరైనా మహిళా కళాకారులను ఇబ్బందులకు గురిచేసినా, అగౌరవంగా ప్రవర్తించినా అస్సలు సహించేది లేదని హెచ్చరించారు. బాధితులకు భరోసా కల్పించేందుకు తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని, అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అండగా ఉంటాం: రాయలసీమ జోన్ వ్యాప్తంగా మహిళా కళాకారులకు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తామని, ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా వారికి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్ చంద్రకళ బాయ్ భరోసా ఇచ్చారు. ఈ నియామకం పట్ల సినీ రంగ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



MANA FILM CHAMBER OF COMMERCE & 24CRAFT

Central Registration: U91900AP2022NPL121612

HEDOFFICE:26/3/461.B.V.NAGAR.NELLORE.ANDHRAPRADESH.INDIA

HON'BLE PRESIDENT SUBRAMANIAM.J

PRESIDENT DR.RAJENDRA.JH

VICE-PRESIDENT P.V.RAO

GENERAL SECRETARY V.VASAVI

JOINT SECRETARY T.HARITHA

TREASURER J.B.NAIDU

EXECUTIVE MEMBERS P.S.P.SHARMA, B.KARUNAKAR REDDY, DR.SK.MADALA NAGUR, LAKSHMI

NO:MFCC/U91900AP2022NPL121612 DATE: 20/04/2026

APPOINTMENT LETTER

Central Registration Chamber(All India Permission)

As Per The Extract Of 10th Board Meeting Resolution Which Was Passed By The Board Of Directors Of "MANA FILM CHAMBER OF COMMERCE 24CRAFT "Mr/Mrs/Kumari Jabade Chandrakala Bai Appointed As ROYOLOSEEMA ZONE ANTI-COMMITMENT For The "MANA FILM CHAMBER OF COMMERCE 24CRAFT" Andhra Pradesh State For The Period Of 21-04-26 To 20-04-27

Signature Of The Appointee

For Mana film chamber of commerce

President / Secretary

DR.J.NABA RAJENDRA BABU

NOTE:-

# జగన్ అండ్‌కోకు పవన్ స్ట్రాంగ్ కౌంటర్



అమరావతి, మే 15: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు సీఎం విజయ్‌తో పోల్చి తనను వైసీపీ నేతలు విమర్శలు చేయడంపై పవన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈరోజు (శుక్రవారం) మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. దశాబ్దం కాలం పాటు నలిగిపోయి, ఫ్యాక్షన్ రాజకీయాలు తట్టుకుని ఇక్కడి వరకు వచ్చామని వ్యాఖ్యానించారు. ఈ మధ్యన పక్క రాష్ట్రంలో ఒక వ్యక్తి పార్టీ పెట్టి సీఎం అవగానే తనతో పోలిక పెట్టారని తెలిపారు.

# గ్రేటర్‌లో ఇష్టారాజ్యం



జీవీఎంసీ అధికారులు కొంతమంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక ప్రాంతానికి మంజూరైన పనులు.జీవీఎంసీ అధికారులు కొంతమంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈస్ట్ జోన్‌లో నాలుగు వేర్వేరు ప్రాంతాలకు మంజూరైన ఓపెన్ జిమ్‌లను...అక్కడ కాకుండా మరొక ప్రాంతంలో, అదీ ఒకేచోట ఏర్పాటుచేసేందుకు సిద్ధమయ్యారు. ఒకచోట మంజూరైన పనిని వేరొకచోటకు మార్చాలంటే తప్పనిసరిగా కమిషనర్ ఆమోదం తీసుకోవాలి. కానీ అధికారులు పూర్తి చేయకుండానే జిమ్ ఏర్పాటుపనులను ప్రారంభించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. తూర్పు జోన్ (పాతజోన్-2) పరిధిలోని ఆరిలోవ సంజీవయ్య నగర్, బాలాజీనగర్, శ్రీకాంత్‌నగర్, రామకృష్ణాపురంలో ఓపెన్‌జిమ్‌లు ఏర్పాటుకోసం నగర పాలక సంస్థ రూ.41.2 లక్షలు గత ఏడాది నవంబరులో మంజూరు చేసింది. ఇంజనీరింగ్ అధికారులు ఇటీవల వరకు ఆ పనులను ఎందుచేతనో గానీ ప్రారంభించలేదు. ఇంతలో ఏమైందోగానీ ఈనెల 13న రాత్రి సమయంలో చినగదిలిలోని యానిమల్ హజ్బండరీ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బోర్డు సొసైటీ లేఅవుట్‌లో బోర్ కోసం రిజర్వు చేసిన స్థలంలో జిమ్ పరికరాల ఏర్పాటుపనులను ప్రారంభించారు. బోరు కోసం రిజర్వు చేసిన స్థలాన్ని అందుకోసమే వినియోగించాలి. ఇతర అవసరాలకు వాడకూడదని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు అక్కడ జిమ్ పరికరాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

# టీడీపీ కో-ఆర్డినేటర్‌గా బెందాళం అశోక్

విశాఖపట్నం, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాలకు తెలుగుదేశం పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్‌గా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకూ ఉత్తరాంధ్ర పరిధిలో పార్లమెంటు స్థానాలకు ప్రకాశం జిల్లాకు చెందిన దామచర్ల సత్య జోనల్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ప్రస్తుతం శ్రీకాకుళం, విజయనగరం, అరకులోయ పార్లమెంటు స్థానాలకు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణను, విశాఖ, అనకాపల్లి నియోజకవర్గాలకు అశోక్‌ను కో-ఆర్డినేటర్‌గా నియమించారు.





# మన్యం గొంతెండుతోంది

మన్యంలోని అధిక గ్రామాల్లో గిరిజనం తాగునీటికి అల్లాడుతోంది. ప్రస్తుతం ఎండలు తీవ్రం కావడంతో నీటి సమస్య మరింత అధికమైంది. కాని గిరిజనుల దాహం కేకలు పాలకులు, అధికారులకు వినిపించని పరిస్థితి కొనసాగుతున్నది. దీంతో గిరి పల్లెల్లోని మహిళలకు తాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయి. మన్యంలోని అధిక గ్రామాల్లో గిరిజనం తాగునీటికి అల్లాడుతోంది. ప్రస్తుతం ఎండలు తీవ్రం కావడంతో నీటి సమస్య మరింత అధికమైంది. కాని గిరిజనుల దాహం కేకలు పాలకులు, అధికారులకు వినిపించని పరిస్థితి కొనసాగుతున్నది. దీంతో గిరి పల్లెల్లోని మహిళలకు తాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయి.ఏజెన్సీ వ్యాప్తంగా 244 గ్రామ పంచాయతీల గిరిజన కుటుంబాలున్నాయి. వాటిలో 2,025 గ్రామాల్లో పూర్తిగా, 1,778 గ్రామాల్లో పాక్షిక తాగునీటి సదుపాయాలున్నాయని అధికారుల రికార్డులు చెబుతున్నాయి.

# పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టు శంకుస్థాపన




శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. రక్షణ, పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) ఈ భారీ ప్రాజెక్టు చేపట్టనుంది.

# డీజల్ & పెట్రోలు ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వం భావ్యం కాదు

**టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య.**



కేంద్ర ప్రభుత్వం డీజల్ & పెట్రోల్ ధరలు పెంచడం భావ్యం కాదని, మూలిగే నక్క మీద తాటి కాయ పడ్డట్లు అని ప్రజలు అంటున్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అంతా మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఎలక్షన్స్ రిజల్ట్ రావడ రాస్తలలో ఫలితాలు కూడా జరిగింది. ఏ ప్రధాని చెప్పని డైలాగు లు చెప్పి బంగారు కొనకరి డీజల్ పెట్రోల్ చూచి వాడరీ అనిచెప్పి ప్రధాని , ముఖ్య మంత్రులు వరకి కల్పనిచన బందబసు తగ్గించారీ అని, చాపి ప్రధాని మోడీ విదేశాలు కు పోవడం ఏ ఎంతవరకు సంబంధం ఉంటుందో అనే విషయాన్ని తెలుసుకోవాలని ప్రజలను కోరడం జరిగింది. మోటార్ ఫీల్డ్ రైతు సంఘాలు అందరూ డీజల్ పెట్రోల్ ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వం భావ్యం కాదు టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య కాంగ్రెస్ పార్టీ తెలిపారు.

# రామాపురం రోడ్డు నిర్మాణానికి గ్రహణం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 15 :**

బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న రామాపురం గ్రామ రోడ్డు నిర్మాణానికి గ్రహణం పట్టుకుంది. గత పుష్కర కాలం నుండి ఈ రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదు. బండి ఆత్మకూరు నుండి రామాపురం గ్రామం వరకు మూడు కిలోమీటర్ల మేరకు ఆర్ అండ్ బి అధికారులు చాలాకాలం క్రితం తారు రోడ్డు నిర్మించడం జరిగింది. రామాపురం గ్రామం నుండి ప్రజలందరూ నిత్యం బండి ఆత్మకూరు నంద్యాల ప్రాంతాలకు వస్తూ వెళుతుంటారు. ఖరీఫ్ రబీ సీజన్లో రామాపురం రైతులు ధాన్యాన్ని ఈ రోడ్డు ద్వారా ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ రోడ్డు పరిస్థితి అధ్వానంగాను దారుణంగాను తయారైంది. వేసవి కాలంలో అయితే ప్రజలు ఎలాగోలా ప్రయాణం చేస్తూ ఉంటారు. వర్షాకాలంలో వారి పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఎగుడుదిగుడు గుంతలతో, కంకర తేలిపోయి, రోడ్డు చీలికలు ఏర్పడడంతో, ప్రజలు నానా ఇబ్బందులు అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తున్న సమయంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. రామాపురం గ్రామం నుండి లింగాపురం గ్రామం వరకు ఉన్న మూడు కిలోమీటర్ల రోడ్డుకు కూడా ఇదే విధంగా తయారయింది. ఎగుడు, దిగుడు గుంతలతో రోడ్డు పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రెండు గ్రామాలకు సంబంధించిన ఈ రోడ్డు నిర్మాణాలను ఎప్పుడు ప్రారంభిస్తారా అని రెండు గ్రామాల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. పది రోజుల క్రితం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఓ వివాహ కార్యక్రమానికి రామాపురం గ్రామానికి రావడం జరిగింది. రోడ్డు నిర్మాణం గురించి గ్రామస్తులు కానీ నాయకులు కానీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాకపోవడం విచారించదగ్గ విషయం. అసలు ఈ రెండు గ్రామాలకు నూతన రోడ్లు వేస్తారా లేదా అన్న విషయానికి ఆర్ అండ్ బి అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించి, జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

దేశవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ పనులు యధావిధిగా కొనసాగించి జి రామ్ జి నూతన చట్టాన్ని రద్దు చేయాలని నంద్యాల మండలంలోని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ సమ్మె నిర్వహించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన భద్రతకు ప్రధాన ఆధారంగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్)ను కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరిచే విధానాన్ని రద్దు చేయాలని 2005లో గ్రామీణ పేదల జీవనోపాధి కోసం కమ్యూనిస్టు పార్టీల దీర్ఘకాల పోరాటాల ఫలితంగానే ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందని ఈ చట్టం దేశంలో మొదటిసారిగా "పని చేసే హక్కు"ను చట్టబద్ధ హక్కుగా గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించడం ద్వారా కోట్లాది కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. ముఖ్యంగా రైతు కూలీలు, భూమిలేని పేదలు, చిన్న రైతులు, వలస కూలీలు, మహిళలకు ఈ పథకం జీవనాధారంగా మారిందని తెలిపారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం, పనిదినాలను పరిమితం చేయడం, కూలి చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం చేయడం ద్వారా పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆధార్ ఆధారిత చెల్లింపులు, మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు వంటి విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన సాంకేతిక సమస్యలకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. నెట్‌వర్క్ సమస్యలు, బయోమెట్రిక్ లోపాల కారణంగా పని చేసిన కూలీల హాజరు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసిన తరువాత 15 రోజుల్లోగా కూలి చెల్లించాల్సిన చట్టపరమైన నిబంధన ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో వారాలు, నెలల తరబడి డబ్బులు జమ కావడం లేదని చెప్పారు. దీంతో అప్పులపాలై కుటుంబ పోషణ కష్టంగా మారుతోందన్నారు. ఉపాధి హామీ పథకం బలహీనపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో



వ్యవసాయ సంక్షోభం, ఉపాధి కొరత, అకాల వర్షాలు, కరవు పరిస్థితుల మధ్య ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత 100 రోజుల ఉపాధిని కనీసం 200 రోజులకు పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు సవరించాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పనుల ఎంపికలో గ్రామసభలకు అధికారం ఇవ్వాలని, అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. అంతేకాకుండా ఉపాధి హామీ పనులను కేవలం గుంతలు తవ్వే కార్యక్రమాలకే పరిమితం చేయకుండా చెరువుల పునరుద్ధరణ, భూసార పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, గ్రామీణ రహదారులు, పశుగ్రాస అభివృద్ధి, వ్యవసాయ అనుబంధ పనులకు అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో గ్రామీణాభివృద్ధికి తోడ్పాటుతో పాటు శాశ్వత ఆస్తుల సృష్టి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. "ఉపాధి హామీ పథకం కేవలం సంక్షేమ పథకం కాదు.. ఇది గ్రామీణ పేదల జీవించే హక్కును కాపాడే చట్టం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు. కూలీల హక్కులను పరిరక్షించేందుకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఆపదలో ఉన్నారా -దిగులు వద్దు








**'మహిళల భద్రత అందరి బాధ్యత'**

**శక్తి యాప్ మహిళలకు రక్షణ ..**

**బాల్య వివాహాలు చేయడం నేరం..**

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..**

**ఎస్సై రామ్మోహన్ రెడ్డి 'భరోసా'**

**మహానంది, పల్లె వెలుగు**

ఎవరైనా ఆపదలో ఉన్నారా దిగులు చెందవద్దని, ఎక్కడైనా వేధింపులు ఎదురైనా మహిళలు, యువతులు భయపడకుండా వెంటనే మమ్మల్ని సంప్రదిస్తే సత్వర రక్షణ కల్పిస్తామని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని అంకాలమ్మ గుడి వద్ద మహిళలకు శక్తి యాప్, బాల్య వివాహాలు,112,1930, సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ...మహిళల భద్రత మనందరి భాద్యత అన్నారు. మహిళలపై జరుగు తున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ గట్టి చర్యలు చేపట్టిందన్నారు. పోలీసుస్టేషన్ కు రాకుండా మహిళల రక్షణ కవచంవంటి శక్తియాప్ ఆధునిక సాంకేతిక సదుపాయాలను మహిళలు వినియో గించుకోవాలన్నారు. ఎమర్జెన్సీ పరిస్థి తుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే సహా యం పొందవచ్చని, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కుంటోందన్నారు. బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు.18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి వివాహాలు చేసే వారు, ప్రోత్సహించే వారు, పాల్గొనే వారు అందరూ శిక్షార్హులని అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.మహిళల రక్షణ, గౌరవం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన భారత న్యాయ సంహితలోని ముఖ్యమైన చట్టాలు, శిక్షల వివరాలు, వాటి ప్రాముఖ్యతలను వివరించారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు చోటు చేసుకుంటే భయపడకుండా వెంటనే పోలీస్ సహాయం తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు, ఒటిపిలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మొబైల్ ఫోన్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎదురయ్యే ప్రమాదాలను అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ సిబ్బందికి లేదా సైబర్ సెల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు లేదా సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు. మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమన్నారు. అత్యవసర పోలీసు సాయం కోసం 112 నెంబర్ కు ఫోన్ చేయాలని చెప్పారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం పోలీస్ సిబ్బంది, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నాయకుడు భూ పోరాట యోధుడు అమర జీవి కామ్రేడ్ నక్కి రామన్నగారి 36వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




కమ్యూనిస్టు భూ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న 36వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి నాగరాముడు , పాల్గొన్నారు . డోన్ నియోజకవర్గం ప్రజలు రెండు ప్రధాన ముఠా రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్న తరుణంలో "కారుచీకటిలో కాంతిరేఖ" వలె సిపిఐ ఆవిర్భవించింది. కటారు కొండ గ్రామంలో అణగారిన వర్గాల, మైనార్టీల, దళితుల స్వేచ్ఛ కోసం ఎర్రజెండాను చేతబట్టి కామ్రేడ్ నక్కి రామన్న ఆ గ్రామాన్ని విముక్తి చేయడంలో రాజీలేని పోరాటం నిర్వహించి తన ప్రాణాలను 1990 మే 15న అర్పించారని కొని యాడారు .కామ్రేడ్ నక్కి రామన్న డోన్ తాలూకా సిపిఐ కార్యదర్శిగా పనిచేస్తూ గ్రామగ్రామాన తిరిగి కమ్యూనిస్టు పార్టీని స్థాపించి రైతాంగ, వ్యవసాయ కార్మికుల, యువజన, విద్యార్థి సంఘాలను బలోపేతం చేసి వెనుకబడిన, మైనార్టీ, దళిత, గిరిజనులకు అండగా నిలబడి భూమిలేని నిరుపేదల కోసం "దున్నేవాడికే భూమి" నినాదంతో భూస్వామ్య పెత్తందారుల చేతుల్లో ఉన్న భూములను పంచేందుకు భూ పోరాటం చేసి పేదలకు దక్కించి విజయం సాధించారు. అప్పటివరకు అభివృద్ధికి నోచుకోని పేదలకు ఇండ్ల స్థలాలు, పక్కా ఇళ్ళు, పెన్షన్లు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, త్రాగునీరు తదితర మౌలిక సౌకర్యాల కోసం కృషి చేశారు. కామ్రేడ్ నక్కి రామన్న తాలూకాలో పార్టీని విస్తరించేందుకు కృషి చేస్తూనే కటారు కొండ గ్రామ సర్పంచ్ గా 7 సంవత్సరాలకు పైగా పనిచేసి గ్రామ అభివృద్ధి కోసం విశేషమైన కృషి చేసి నేడు జరుగుతున్న గ్రామ అభివృద్ధికి ఆనాడే బాటలు వేశారు. అందుకే కామ్రేడ్ నక్కి రామన్న మరణించి 36 సంవత్సరాలు గడిచినా నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఎర్రజెండా బిడ్డగా ఈ దేశంలో దోపిడీలేని సోషలిస్టు సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన కామ్రేడ్ నక్కి రామన్నను, పార్టీకి ప్రజలకు చేసిన ఆయన సేవలను స్మరించుకుని ఈ దేశంలో మార్పు కోసం ఆయన కలలుగన్న సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, ధనుంజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ , సిపిఐ నాయకులు ఓబయ్య, రామయ్య , రాజేంద్ర, గోకారి, తదితరులు పాల్గొన్నారు.

# సారాకు దూరమైతేనే భవిష్యత్తు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు -మే 15 :**

గిరిజన పుత్రులు నాటు సారా వ్యసనానికి దూరమైతేనే భవిష్యత్తు బాగుంటుందని నంద్యాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమ్మల్ల కుంట చెంచుగూడెం లో గిరిజనులకు ప్రత్యేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. నాటు సారా అయ్యే నిర్మూలన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సామాజిక సమస్యలపై ప్రజలలో చైతన్యం కల్పించడంతోపాటు గ్రామస్తులతో సన్నిహిత్వం పెంచుకోవడమే నవోదయ ఉద్దేశమని అన్నారు. నాటు సారా తయారీ, అమ్మకాలు, దీనివల్ల కలిగే దుష్పరిణామాలను గురించి వివరించారు. అధికంగా నాటు సారా సేవించడం వల్ల అనారోగ్యాలకు గురి కావడంతో పాటు, ఆర్థికంగా కూడా నష్టపోతారని పేర్కొన్నారు. గిరిజనులు వ్యసనాలకు దూరంగా మద్యం విరమణ వైపు అడుగులు వేయాలని సిఐ కృష్ణమూర్తి గిరిజనులకు సూచించారు. బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ మాట్లాడుతూ మంచి స్పర్శ చెడు స్పర్శాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. గిరిజనులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని చెప్పారు. వేసవిలో శిక్షణలు పొంది ఉద్యోగం మేళాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో గాయత్రి మాట్లాడుతూ బాలల సంక్షేమం, యువత అభివృద్ధిపై వాళ్ళు సూచనలు చేశారు. గిరిజన మహిళలు తమ పిల్లలను పాఠశాలలకు పంపి వారిని ప్రజ్ఞవంతులుగా తీర్చిదిద్దాలని, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని కోరారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు నెమల్ల కుంటలోని గిరిజన యువకులకు వాలీబాల్ గిట్లను అందజేశారు. మండల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు ప్రజల నుండి వినతిపత్రాలు సేకరించి, వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి,ఎస్సై శివప్రసాద్, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి బాల వీరభద్రారెడ్డి, వెలుగు శాఖ ఏపిఎం ఎం సి గుర్రప్ప, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

**తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ.**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**





నిన్నటి రోజున మంత్రి టీజీ భరత్ గురించి కర్నూలు కలెక్టర్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ చేస్తున్న తప్పుడు ఆరోపణలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేయడం వైఎస్ఆర్సిపి నాయకులకు అలవాటైందని మండిపడ్డారు. గతంలో రాష్ట్రాన్ని అవినీతి, అరాచకాల దిశగా నడిపించిన వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ చర్యలను చూసి జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలకు దిగుతున్నారని అన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రతి వర్గ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతులు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంక్షేమం వంటి అనేక రంగాల్లో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.మంత్రి టీజీ భరత్ కర్నూలు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుంటే, దానిని ఓర్వలేక వైఎస్ఆర్సిపి నాయకులు రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం వైఎస్ఆర్సిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.ప్రజలు ఇప్పటికే వైఎస్ఆర్సిపి అసత్య రాజకీయాలను పూర్తిగా గుర్తించారని, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఇకపై ఫలించవని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల కోసం నిరంతరం పని చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి మరియు సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని, రాష్ట్ర ప్రగతికి అడ్డంకులు సృష్టించే రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని ఆమె పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**విత్తనాల దుకాణాలపై ఆకస్మిక దాడులు.**

**అనుమతులు లేకుండా విక్రయిస్తున్న విత్తనాలను అమ్మకాలు నిలిపివేత.**

**వ్యవసాయ శాఖ ఏడిఏ బాలవర్ధిరాజు.**





**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఈరోజు ఆదోని మండలంలో గల విత్తనాల దుకాణాలను ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు బి. బాలవర్ధి రాజు మరియు ఆదోని మండల వ్యవసాయ అధికారి బి.వి.జి. సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలలో భాగంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఫర్టిలైజర్స్ షాపులో 9,99,840 రూపాయల విలువగల విత్తనాల అమ్మకాలు మరియు పెద్ద హరివాణం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ ఆగ్రో ట్రేడర్స్ దుకాణంలో 1,27,014 రూపాయల విలువగల విత్తనాల అమ్మకాలు సంబంధిత సోర్స్ సర్టిఫికెట్ లేనందున మొత్తం 11,26,854 రూపాయల విలువగల విత్తనాల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విత్తనాల విక్రయాలు తప్పనిసరిగా సరైన బిల్లులు, సోర్ సర్టిఫికెట్, ఇన్వాయిసులతో నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు అదేవిధంగా రైతు సోదరులు తాము తీసుకున్నటువంటి విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు పొందవలెనని తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలి

**సిపిఎం పార్టీ నాయకులు ఆదోని.**



**ఆదోని ( పల్లె వెలుగు ) :**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని శ్రీనివాస భవన్ కూడలి నందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. రాస్తారోకో కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న వీరు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికల వరకు ప్రజలను మభ్య పెట్టేందుకు నాన్చుడు ధోరణి వివరిస్తూ రాత్రికి రాత్రి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజలపై అదనపు భారాలు మోపడం సరైనది కాదని వారు విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, తిప్పన్న, నాయకులు అజీమ్ ఖాన్, నాగేంద్ర, ఆటో కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## తానాపురం హోలగుంద రోడ్డుకు మహర్దశ

**ఏడు కోట్ల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పార్థసారథి.**

**డి ఎస్ ఎఫ్ పోరాట ఫలితమే రోడ్డుకుమోక్షం.**

**ఆదోని (పల్లె వెలుగు) :**



డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డి ఎస్ ఎఫ్) విద్యార్థి సంఘం, పోరాట ఫలితంగా కూటమి ప్రభుత్వం స్పందించి. డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రణపురం ఉదయ్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని దనాపురం హోలగుంద రోడ్డుకు ఎట్టకేలకు మహర్దశ కలిగిందని అన్నారు. ధనాపురం నుండి నాగనాతనహల్లి హెబ్బటం హోళగుంద రహదారికి 7 కోట్ల రూపాయలు తో రోడ్డు పనులు ప్రారంభం చేసిన ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి అలాగే కూటమి ప్రభుత్వానికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా ఉద్యమ అభినందనలు తెలియజేసిన డి ఎస్ ఎఫ్ నాయకులు.

## ఉచిత కబడ్డీ సమ్మర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొంకా సిద్ధార్థ నాయుడు.**







**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఆదోని పట్టణంలోని అరుణ్ జ్యోతి నగర్ సమీపంలో ఫిలిప్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కబడ్డీ సమ్మర్ ట్రైనింగ్ సెంటర్ మరియు కబడ్డీ కోర్టును నిన్న టిడిపి యువ నాయకులు కొంకా సిద్ధార్థ నాయుడు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల వైపు ముందుకు రావాలని, కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని తెలిపారు. ఉచితంగా నిర్వహిస్తున్న ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా యువకులకు శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు చెప్పారుఈ కార్యక్రమంలో స్థానిక యువత, క్రీడాభిమానులు మరియు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. కబడ్డీ సమ్మర్ క్యాంపును నిర్వహకులు అమర్ ప్రకాష్, భూపతి, నాగరాజ్, తాయన్న, నారాయణ, ఈరన్న, రాము, గోవిందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న లెక్చరర్ల పర్యటన

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 15 :**



బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో 10వ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు గాను అడ్మిషన్ల కొరకు లెక్చరర్లు గ్రామాలలో నిర్వహిస్తున్న పర్యటనలు కొనసాగుతున్నాయి. గత వారం రోజుల నుండి లెక్చరర్ల బృందం గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వ కళాశాలలో చేరాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం, భోజనం, సంత జూటూరు గ్రామాలలో లెక్చరర్ల బృందం పర్యటించింది. ఉత్తమ ఫలితాలను సాధించడంతోపాటు, కళాశాలలో అన్ని రకాలైన వసతులు ఉన్నాయని, విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి తప్పనిసరిగా ప్రభుత్వ కళాశాలలో చేరాలని సూచించారు. డాక్టర్ జి వి రఘునాదరెడ్డి, డాక్టర్ ఎస్, కె నజిరుద్దీన్, ప్రసాద్, శివరామకృష్ణచారి, సురేష్, బాబా పక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి





**సిపిఎంఆధ్వర్యంలో పాండవగల్లులో నిరసన కార్యక్రమం.**

**ఆదోని (పల్లె వెలుగు ) :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ అర్ధరాత్రి నుండి పెట్రోల్ పై డీజిల్ పై మూడు రూపాయలు చొప్పున ధరలు పెంచి ప్రజలపై మరింత భారాలు వేసిందని ఈ భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఆదోని మండలంలోని పాండవగల్లు గ్రామం దగ్గర ఆదోని మాధవరం రోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే. రామాంజనేయులు మాట్లాడుతూ వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి మరింత పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కూటం ప్రభుత్వం కూడా పల్లెత్తు మాట మాట్లాడకుండా మౌనంగా ఉండడం సరైనది కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎస్ అనిఫ్ భాష, పార్టీ సభ్యులు చిరంజీవి, కుప్పగల్ ఉసేని, రమేష్, డివైఎఫ్ఐ కార్యకర్తలు మల్లి, నవీన్ ఉదయ్ కిరణ్, మరియు టెంప్ మరియు ఆటో డ్రైవర్లు నాగరాజు,రామాంజనేయులుప్రసాద్, రైతులు చంద్రశేఖర్ ఆంజనేయ, భాష, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేయాలి







**అంతర్జాతీయ అథ్లెట్ హరిత కుమారికి కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి ఘన సన్మానం.**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ప్రపంచ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించనున్న జిల్లా క్రీడాకారిణి హరిత కుమారిని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి ఘనంగా సన్మానించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఒక మహిళ అంతర్జాతీయ స్థాయి క్రీడా వేదికపై నిలవడం గర్వకారణమని కొనియాడారు. "పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని హరిత నిరూపించారు. ఆమె విజయం జిల్లాలోని తోటి క్రీడాకారిణులకు గొప్ప స్ఫూర్తినిస్తుంది" అని పేర్కొన్నారు. ప్రపంచ మాస్టర్స్ పోటీల్లో పతకాలు సాధించి, దేశానికి మరియు రాష్ట్రానికి అదేవిధంగా కర్నూలు జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రైతు సేవ కేంద్రాన్ని సందర్శించిన మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల మండలములోని మిట్నాల గ్రామములోనీ రైతు సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు సందర్శించి రైతు విశిష్ట సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియను మరియు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న సాంకేతిక అంశాలైన డ్రోన్ ఆప్ మరియు రైతు ఆప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో భూమి కలిగిన రైతులు అందరూ ప్రభుత్వం ద్వారా ఇస్తున్న విశిష్ట గుర్తింపు కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఇందుకు గాను వారి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. రాబోయే కాలంలో ఈ విశిష్ట గుర్తింపు కార్డు కలిగిన వారికి వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలు వర్తింపచేయబడునని ,అలాగే యూరియా మరియు ఇతర ఎరువుల కొనుగోలు చెయ్యాలన్న ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య అవసరమని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు అందరూ డ్రోన్ కు సంబంధించిన ఆప్ ను వారి మొబైల్ లో డౌన్లోడ్ చేసుకుని, దీని ద్వారా వారి పంటలకు పిచికారి చేసుకొనుటకు క్యాబు బుకింగ్ తరహాలో డ్రోన్ బుకింగ్ చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే రైతు ఆప్ ద్వారా వ్యవసాయ శాఖ కు సంధించిన వివిధ విషయాలు తెలుసుకోగలరని, ఇందుకుగాను రైతు ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ విధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ సాంకేతిక అంశాలను రైతులు వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభ సాటిగా చేసుకోవాలని తెలిపారు. సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి :- వ్యవసాయ యంత్రకరణలో భాగంగా ప్రభుత్వం సబ్సిడీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు సబ్సిడీ పై అందుబాటులోకి తీస్కొని రావడం జరిగింది. ఈ పథకంలో చిన్న,సన్న కారు రైతులు ఎస్సీ, ఎస్టి మరియు మహిళా రైతులకు 50% సబ్సిడీతో మరియు ఇతర రైతులకు 40% సబ్సిడీ తో వ్యవసాయ పరికరాలు అందజేయబడునని పూర్తి సమాచారం కొరకు సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి ఈ నెల 19 వ తేదీ లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, లబ్ది దారుల ఎంపిక లాటరీ విధానం ద్వారా నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు తెలియచేసారు. సబ్సిడీ పై విత్తనాల పంపిణీ :-ప్రభుత్వం ద్వారా 50% సబ్సిడీపై జీలుగ పిల్లిపెసర విత్తనాలు సరఫరా చేయబడునని జీలుగ పూర్తిదర క్వింటాలుకు 16,000 రూపాయలు కాగా 50% సబ్సిడీ పై క్వింటా 8,000 రూపాయలకు అలాగే పిల్లి పెసర క్వింటా పూర్తి ధర 19,600 రూపాయలు కాగా సబ్సిడీ పై 9,800 రూపాయలకు అందజేయబడునని, ఒక రైతుకి గరిష్టంగా 5 ఎకరాలకు 5 పాకెట్లు ఇవ్వబడునని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు.

# క్రమశిక్షణ లేకపోతే ఇంటికే









**మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక**

**పిన్ పాయింట్ ప్రోగ్రామ్ పక్కాగా అమలు చేయాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరపాలక సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమశిక్షణ లోపం ఉంటే ఇంటికే వెళ్లక తప్పదని కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. శుక్రవారం ఆయన 14వ శానిటేషన్ మస్టర్‌ను తనిఖీ చేశారు. అనంతరం చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా, వాణిజ్య నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ క్రమంలో కార్మికుల్లో ఒకరు హాజరు వేసుకుని ఇంటికి వెళ్లడం, మరొకరు మొబైల్‌లో చూస్తూ కాలక్షేపం చేయడాన్ని గమనించిన కమిషనర్, వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికి వెళ్లిన ఉద్యోగి జీతం కట్ చేయాలని ఆదేశించారు. చరవాణి చూస్తూ కాలక్షేపం చేస్తే జీతాలు ఇవ్వాలా? హాజరు వేసుకుని ఇంటికి వెళ్తే ఉద్యోగం ఎందుకు? అంటూ సిబ్బందిని తీవ్రంగా హెచ్చరించారు. పిన్ పాయింట్ ప్రొగ్రాం ప్రకారం పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా అమలు చేసి ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులకు ఉద్దేశపూర్వకంగా గైర్హాజరు కావడం, పని సమయాల్లో మొబైల్ ఫోన్లతో కాలక్షేపం చేయడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. అనంతరం పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్, అక్కడి స్వచ్ఛత, తాగునీటి సరఫరా, భోజన నాణ్యత వంటి అంశాలను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. కర్నూలు నగరపాలక కార్యాలయంలో ప్రజలకు కల్పించనున్న వసతులను కమిషనర్ పరిశీలించారు. ఇటీవల ఆయన ఆదేశాల మేరకు కుర్చీలు, వాటర్ కూలర్, హెల్ప్ డెస్క్, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత కార్పొరేషన్‌పై ఉందని, కూర్చోవడానికి కుర్చీలు, తాగడానికి చల్లని నీళ్లు, సహాయం చేయడానికి హెల్ప్ డెస్క్ వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. అదేవిధంగా వెండర్ జోన్ల ఏర్పాటుకు వెంకటరమణ కాలనీలోని హరిత హోటల్ వెనుక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి







**నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ ప్రారంభం**

**పాణ్యంలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్**

**మొదటి రోజే 300కు పైగా వినతులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజల సమస్యలను వారి చెంతనే వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి శుక్రవారం నిర్వహించే 'నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ను శుక్రవారం పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డితో కలిసి కలెక్టర్ ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు: కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి జనం పోటెత్తుతున్నారని, ప్రజలకు ప్రయాణ భారంతో పాటు సమయం వృథా కాకుండా ఉండేందుకు నియోజకవర్గ స్థాయిలోనే ఈ వేదికను ఏర్పాటు చేశామన్నారు. పారదర్శకత: అధికారులు సమస్య పరిష్కారం కాకపోతే, అది ఎందుకు సాధ్యం కాదో బాధ్యతగా వివరించాలని, దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గుతుందని కలెక్టర్ సూచించారు. త్వరితగతిన చర్యలు: క్షేత్రస్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యల కోసం ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీపై సీఎం ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. నెంబర్ వన్ నియోజకవర్గం: జిల్లాలో తొలి పీజీఆర్ఎస్‌కు పాణ్యం నియోజకవర్గాన్ని ఎంపిక చేసినందుకు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సమస్యల వెల్లువ: మొదటి రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీలు, డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, పెన్షన్లు, రెవెన్యూ సమస్యలపై 300కు పైగా అర్జీలు వచ్చాయని వెల్లడించారు. వచ్చే శుక్రవారం కూడా ఇదే తరహాలో కార్యక్రమం ఉంటుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పాల్గొన్న అధికారులు: ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ (ఇంచార్జి) అనురాధ, మున్సిపల్ కమిషనర్ చల్ల ఓబులేసు, జెడ్పీ సీఈఓ రమణారెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచిన కర్నూలు ఒకటవ పట్టణ సీఐ జి. మారుతి శంకర్





**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్ .**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెట్రో ల్, డీజిల్, గ్యాస్ తదితర ఇంధన ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఇంధన పొదుపు అత్యంత అవసరంగా మారిందని కర్నూలు ఒకటవ పట్టణ సీఐ జి. మారుతి శంకర్ పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రులుకూడా ఇంధన పొదుపు చర్యలకు మద్దతుగా తమ కాన్వా య్‌ల వాహనాల సంఖ్యను తగ్గి స్తు న్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజ ల్లో ఇంధన పొదుపుపై అవగాహన కల్పిం చేందుకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు ఒకటవ పట్ట ణ సీఐ జి. మారుతి శంకర్ తననివాసం నుం డి కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నడిచి వెళ్లి ఆదర్శంగా నిలి చారు. ఈ సందర్భంగా కర్నూలు ఒన్ టౌన్ సిఐ మారుతి శంకర్ ఇంధన పొదు పు ప్రతి పౌరు డి బాధ్యత అని ప్రతిఒ క్కరు చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే సమా జానికి, దేశానికి ఎంతో మేలు జరు గుతుందని, అవసరం లేని వాహన విని యోగాన్ని తగ్గించాలన్నారు.

## నంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాల పై ప్రత్యేక డ్రైవ్

**30 వాహనాలకు జరిమానా.**

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**30 వాహనాలకు జరిమానాలు విధించారు.**





**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు నగరంలో నంబర్ ప్లేట్ లేని ద్వి చక్ర వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వారి ఆదేశాల మేరకు నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురు ద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది విస్తృతతనిఖీలు చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మొత్తం30 ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.మోటార్ వాహనాల చట్టంప్రకా రం వారికి జరిమానాలు విధించారు. కొత్త నంబర్ ప్లేట్లను అమర్చేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ వాహనదా రులకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవ గాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్లు దరించాలని వాహన పత్రాలను కలిగి ఉండాలని మరియు వాహానాలకు నంబర్ ప్లేట్లు స్పష్టంగా ఉంచాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు.

## కెవిపిఎస్ మండల అధ్యక్షులు వివాహ వేడుకల్లో ప్రజాసంఘాల నాయకులు





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 15**

ఎమ్మిగనూరు మండల పరిధిలో కోటేకల్ గ్రామంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు కోటేకల్ చిన్నప్ప & ఓర్వ వివాహ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం, ఉపాధ్యక్షులు కరుణాకర్, అంబేద్కర్ భవన నిర్మాణ సాధన కమిటీ చైర్మన్ ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ చైతన్య, దళిత రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్, కెవిపిఎస్ ఎమ్మిగనూరు టౌన్ మండల కమిటీల నాయకులు సుమాల ఆంథోని, కలగుట్ల రాజా రమేష్, ఎస్ తిమ్మన్న, లు వారి బృందంతో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని నూతన వధూవరులకు అందజేశారు. అనంతరం నాయకులను కోటికల్ గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుమాల రాజు, గుడేకల్ ఆనందు, గుంటెప్ప, కలగొట్ల రంగన్న, నల్లన్న, ఎర్రకోట అరుణ్, శిరాలదొడ్డి యొహాన్, భగవంతు, మనోహర్, ఎస్ ఎఫ్ ఐ మండల ప్రధాన కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేని 10వాహనాలకు జరిమానా

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని మెయిన్ బజార్ ప్రాంతంలో కర్నూలు వన్ టౌన్ సీఐ మారుతి శంకర్ ఆధ్వ ర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 10 వాహనా లను గుర్తించి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులతో అక్కడికక్కడే నూతన నంబర్ ప్లేట్లను ఏర్పా టు చేయించారు నంబర్ ప్లేట్లు లేని వాహన చోదకుల వాహనాలకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదా రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నంబర్ ప్లేట్లు లేని వాహ నాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయ ని ఈ సందర్భంగా పోలీ సు అధికారులు హెచ్చరించారు.

## మే 26నే కేరళకు రుతుపవనాలు



**న్యూఢిల్లీ:**

దేశవ్యాప్తంగా భానుడి భగభగలకు, తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండి)చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే దేశాన్ని పలకరించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. మే 26వ తేదీన రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1వ తేదీన రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. అయితే ఈసారి అంతకంటే ముందే, అంటే మే 26నే ఇవి రానున్నట్లు వాతావరణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ అంచనాకు నాలుగు రోజులు ముందు లేదా వెనుక (మే 22 నుంచి మే 30 మధ్య) రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. కేరళలో ప్రవేశించిన అనంతరం ఇవి క్రమంగా ఉత్తరం వైపుగా కదులుతూ దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. దీంతో దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల (వర్షాకాలం) సీజన్ ప్రారంభమౌతుంది.

# దళిత క్రైస్తవులకు 'ఎస్సీ' హోదా కల్పించాలి: బీఎస్పీ డిమాండ్







**మంత్రాలయంలో దళిత క్రైస్తవుల రాజకీయ చైతన్య సభ దిగ్విజయం**

**భారీ ర్యాలీ నిర్వహించిన బీఎస్పీ, ఎంఆర్పీఎస్ నేతలు**

**రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం సాధ్యం: మంచాల లక్ష్మీనారాయణ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

దళిత క్రైస్తవుల దశాబ్దాల డిమాండ్ అయిన 'ఎస్సీ' హోదాను వెంటనే కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మంత్రాలయంలో బీఎస్పీ, బీఎస్ఎస్, ఎంఆర్పీఎస్ మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 'దళిత క్రైస్తవుల రాజకీయ చైతన్య సభ' నిర్వహించారు. అంతకుముందు రాఘవేంద్ర సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్లేకార్డులతో భారీ ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాడులు అరికట్టాలి.. హోదా కల్పించాలి సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాలస్వామి, ఏపీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళిత క్రైస్తవులపై, పాస్టర్లపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. చర్చిలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు వంటి ఘటనలు అమానుషమని మండిపడ్డారు. దళితులుగా పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించినంత మాత్రాన వారి సామాజిక స్థితిగతులు మారవని, కావున వారికి రాజ్యాంగబద్ధంగా ఎస్సీ హోదా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాజ్యాధికారమే లక్ష్యం కావాలి అట్టడుగు వర్గాలు రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుందని నేతలు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు ఏకమై రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం బహుజనులందరూ రాజకీయంగా చైతన్యవంతులు కావాలని కోరారు. తరలివచ్చిన జనసందోహం ఈ చైతన్య సభకు జిల్లా నలుమూలల నుండి వందలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జిలు గాడి అరుణ్ కుమార్, హనుమన్న, సామేలు, రవి కుమార్, రామలింగప్ప, శాంతరాజ్, సుంకప్ప, సలీంబాష తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వన్ మంత్ - ఫోర్ విజిట్ తో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు






**ఆళ్లగడ్డ పట్టణంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన**

**- మొదటిరోజు 458 అర్జీలు స్వీకరణ**

**21 రోజులలోపు ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం**

**కలెక్టర్ రాజకుమారి గణియా**

**-గ్రీవెన్స్ లేని ఆళ్లగడ్డే లక్ష్యం**

**: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 15 పల్లె వెలుగు**

వన్ మంత్ – ఫోర్ విజిట్, పిజిఆర్ఎస్ లో స్వీకరించిన ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ప్రజల నుండి నేరుగా వినతులు, ఫిర్యాదులు, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి దూర ప్రాంతాల ప్రజలు రావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నందున, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిరంతరాయంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వాటి స్వభావాన్ని బట్టి ఒక రోజు నుండి గరిష్టంగా 21 రోజుల లోపు పరిష్కరించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియోజకవర్గాల వారీగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, అందులో భాగంగా మొదటిసారిగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. ఒక్కరోజే సుమారు 458 అర్జీలు అందాయని, వాటన్నింటినీ స్కాన్ చేసి సంబంధిత అధికారుల లాగిన్‌లకు పంపిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

ప్రజల నుండి అందిన ఫిర్యాదుల్లో దాదాపు 60 శాతం భూ వివాదాలకు సంబంధించినవేనని, 25 శాతం అభివృద్ధి పనులు, రహదారులు, కల్వర్టులు, పాఠశాలల స్థల సమతలీకరణ, శ్మశాన వాటికలు వంటి అంశాలపై ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 10 నుంచి 15 శాతం వరకు వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు, సదరం స్లాట్లకు సంబంధించిన సమస్యలేనని పేర్కొన్నారు. అలాగే మొదటి, రెండో శుక్రవారాల్లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, మూడో శుక్రవారం నాటికి వాటి పరిష్కారానికి చర్యలు పూర్తి చేయాలని, నాలుగో శుక్రవారం నిర్వహించే సమీక్షలో ఎన్ని కేసులు పరిష్కరించామో, ఎన్ని పట్టాలు పంపిణీ చేశామో సమగ్రంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థవంతంగా స్పందించకపోవడం వల్లే ప్రజలు జిల్లా కలెక్టర్ దాకా రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, గ్రామ మరియు మండల స్థాయి అధికారులు తమ పనితీరును మెరుగు పరచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినా, తప్పుడు సమాచారం అందించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే శుక్రవారం ఉదయం 9 గంటలకే అధికారులు హాజరై, కనీసం 450 అర్జీల పరిష్కారంతో బాధితులకు పత్రాలు అందించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ గతంలో చిన్న చిన్న పనుల కోసం ప్రజలు అధికారుల చుట్టూ ఎన్నోసార్లు తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుండటం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అధికారులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా స్వేచ్ఛగా పని చేసే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇంకా అనేక వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని, ప్రజలు అభివృద్ధి పనులు కోరుతూ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఫిర్యాదులు లేని ఆళ్లగడ్డ, సమస్యలు లేని ఆంధ్రప్రదేశ్‌ను చూడాలన్నదే తమ లక్ష్యమని ఆకాంక్షించారు. అధికారులను ప్రోత్సాహకంగా సన్మానిస్తామని తెలిపారు. దీన్ని పోటీగా భావించి అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే అఖిలప్రియ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వినేందుకు వరుసగా నాలుగు శుక్రవారాలు జిల్లా యంత్రాంగం మొత్తం ఆళ్లగడ్డకు రావడం ఆనందంగా ఉందన్నారు. , ఆర్డీఓ, విశ్వనాథం, డీఎస్పీ, శ్రీనివాసులు, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఎంపీడీవో నూర్జహాన్ బేగం, కమిషనర్ పి కిషోర్, సిఐలు నాగరాజరావు, బివి రమణ,వివిధ శాఖల జిల్లా అధికారులు నియోజవర్గ మండల అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాల్గొన్న అధికారులఅందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షోభంలో పొదుపు -దేశ ప్రగతికి గెలుపు

**పల్లె వెలుగు:**

యుద్ధ సంక్షోభం దేశ రక్షణకు పొదుపు మంత్రం కావాలి పశ్చిమాసియా తీరాల్లో కమ్ముకున్న యుద్ధ మేఘాలు చమురు ధరల సంక్షోభం దేశ ప్రగతికి అడ్డంకిగా నిలిచిన వేళ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పొదుపు మంత్రం అందరం పాటిద్దాం.స్వయం నియంత్రణతో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుదాం.వాహనాల వాడకం తగ్గిద్దాం.ప్రజా రవాణాను ఆశ్రయిద్దాం.ఒకే కారులోనలుగురం ప్రయాణిద్దాంఇంధన భారాన్ని తగ్గిద్దాం.అనవసరపు ప్రయాణాలకు స్వస్తి పలుకుదాం.వర్క్ ఫ్రమ్ హోంకు ప్రాధాన్యత ఇద్దాం బంగారు కొనుగోళ్ళుఆపి విదేశీ మారకపు నిల్వలు రక్షిద్దాం.పసిడిపై మోజును ఏదాది పాటు వాయిదావేద్దాం.విదేశీ దిగుమతులు అడ్డుకుందాం దిగుమతుల ప్రత్యామ్నాయ ఉత్పత్తులు పెంచుదాం.పరాయి దేశాల వంట నూనెల వాడకాన్ని తగ్గిద్దాం.స్వదేశీ నూనెలను ప్రోత్సహిద్దాం.ప్రకృతి సాగును ప్రోత్సహిద్దాం.విదేశీ విహార యాత్రలు వద్దు.స్వదేశీ పర్యటనే ముద్దు.స్వదేశీ మంత్రంతో ఆత్మనిర్భర భారతను గెలిపిద్దాం.సొంత సుఖాల కన్నా దేశ ప్రజల శ్రేయస్సేమిన్న జాతి అభివృద్ధే



ధ్యేయంగా స్వదేశీయే జాతి జీవనశైలిగా ఎంచుకుందాం స్వదేశీ ఉత్పత్తులను నమ్ముదాం స్వదేశీ ముద్దు విదేశీ వద్దు.ప్రధాని చెప్పిన ఏడు సూత్రాలు పాటించడం మన జాతీయ.బాధ్యతగా స్వీకరిద్దాం భారత దేశ ప్రతిష్ఠలు.ప్రపంచానికి చాటుదాం.పొదుపు అనే ఆయుధంతో సంక్షోభాన్ని ఎదుర్కొందాం.ఆడంబరాలు వద్దు ఆదాయాన్ని మించి వ్యయం చేయద్దుఅప్పులపాలుకావద్దు.మితవ్యయమంత్రమే మనఆర్థిక వికాస ంత్రమైప్రగతికిదిక్సూచికావాలి.మితవ్యయమేమనకుర క్షణకవచంఅవుతుంది.ఆదాయాన్ని మించి ఖర్చు.చేయద్దు పొదుపుంచేసే గుణమే ప్రగతికి పురోగతికి మూలం.అవసరాల కోసం పరిమిత ధనాన్ని వాడాలి అనవసరపు కొనుగోళ్లకు దూరంగా ఉండాలి.నేటి పొదుపే రేపటికి మదుపు ఆర్థిక క్రమశిక్షణే వృద్ధికి అభివృద్ధికి దిశ దశ కావాలి.కష్టపడి సంపాదించిన ధనాన్ని దాచుకోజాగ్రత్తగా వాడుకోఆర్థిక స్వతంత్రాన్ని రక్షించుకో.అపరిమిత కోరికలకు పరిమిత వనరులకు మధ్య సంతులితను పాటించాలి సహజ వనరుల అభివృద్ధితో ఆర్థిక వ్యవస్థలో వెలుగులు నింపాలి.ప్రభుత్వం పౌరసమాజం పరిమిత ప్రత్యామ్నాయ ప్రయోజనాలున్న వనరులను అభిలషణీయంగాఉపయోగించాలి.ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి ఆదాయాలను సృష్టించాలి.మానవ వనరుల వికాసంతోసంక్షోభాలను నివారించే శక్తి సామర్థ్యాలు పెరుగాలి.సుస్థిర ఆర్థికాభివృద్ధితో ఆర్థిక వ్యవస్థలో స్వావలంబన స్వయం స్వమృద్ధి జరగాలి.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ రచయిత కరీంనగర్.

# రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి బీసీ







**రూ.7.90 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే.**

**మహానంది, పల్లె వెలుగు**

రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మహానంది-ఎం సి ఫారం వ్యవసాయ కళాశాల వరకు రూ.7,90 కోట్ల న్యూ డెవలప్ మెంట్ బ్యాంకు నిధులతో నిర్మించిన నూతన రహదారిని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డితో కలిసి ప్రారంభించారు. మంత్రి బీసీ మాట్లాడుతూ..2019 లో మంజూరైన ఈ రోడ్డును అప్పటి వైసీపీ ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేయలేక పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణం ప్రారంభించి పూర్తి చేశామన్నారు.మహానంది నుండి ఎంసీ ఫారం వరకు 2.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు, 400 మీటర్లు సీసీ రోడ్డు పనులు పూర్తి చేశామని తెలిపారు. ఎంసీ ఫారం మధ్యలో పాలేరు వాగు వంతెనను కూడా రూ.5 కోట్లతో అనుమతులు త్వరలో వస్తాయన్నారు. బుక్కాపురం చెరువు అలుగులు వద్ద రూ.2.5 కోట్లతో వంతెన నిర్మాణానికి అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణం పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ముందుగా మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను మంత్రి, ఎమ్మెల్యే దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఈవో మంత్రి ఎమ్మెల్యేను శేషావస్త్రాలతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికలను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. మహానంది మండలంలో ప్రజల దశాబ్దాల కల నెరవేరుబోతుంది. మహానంది -ఏం సి ఫారం మధ్యన ఉన్న పాలేరు వాగు నల్లమల్ల అడవి ప్రాంతంలో భారీ వర్షాలు కురిసినప్పుడు వాహనాల రాకపోకలు రెండు, మూడు రోజుల వరకు స్తంభించిపోయేవి. రాకపోకలు సాగించాలంటే నంద్యాల,నందిపల్లి మీదుగా మహానందికి రావాల్సి వచ్చేది. పాలేరు వాగు వంతేనా నిర్మాణం కూడా చేపడతామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలపడంతో, మహానంది మండలంలోని ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల కెసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,నంద్యాల తాలూకా సీఐ శ్రీనివాసులు రెడ్డి, తహసిల్దార్ పి.రమాదేవి, మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, కూటమి నేతలు జనార్దన్ రెడ్డి, కంచర్ల శివయ్య,నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, భాష్యం రాముడు గౌడ్, గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, పాశం శ్రీనివాసులు, గంగిశెట్టి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**రికార్డులు సరిగా లేకుంటే చర్యలు తప్పవు: జె.సి. నూరుల్ ఖమర్ హెచ్చరిక**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





రైతులకు నాణ్యమైన ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందాలని, ఎక్కడా అధిక ధరలకు విక్రయించినా లేదా అక్రమ నిల్వలు ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ హెచ్చరించారు. శు క్రవారం ఆయన కల్లూరు మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వలు, విక్రయాల క్షుణ్ణ పరిశీలన: కల్లూరు న్యూ బస్టాండ్ సమీపంలోని పరమేశ్వర ఏజెన్సీతో పాటు, లక్ష్మీపురం గ్రామంలోని రాజ్యలక్ష్మి పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ దుకాణాలను జె.సి సందర్శించారు. ఈ సందర్భంగా షాపుల్లోని యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు మరియు అమ్మకాల రికార్డులను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయిస్తున్నారా? లేదా? అనే అంశంపై ఆరా తీశారు. అధికారులకు, నిర్వాహకులకు ఆదేశాలు: అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. పారదర్శకత: దుకాణ నిర్వాహకులు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలి. అక్రమ నిల్వలు: ఎరువుల కొరత సృష్టించి అక్రమంగా నిల్వ ఉంచినా, ఎం.ఆర్.పి కంటే ఎక్కువ ధరకు అమ్మినా లైసెన్సులు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అధికారుల నిఘా: రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, మండల వ్యవసాయ శాఖ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఇతర రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి కుక్కలతో సార వ్యవహారం/బెడద) తీవ్ర ఆందోళనకరంగా మారాయి.





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

చిన్నపిల్లలపై దాడులు, ప్రాణాపాయం, మరియు రోగాల వ్యాప్తి నేపథ్యంలో ఈ విషయంపై సుప్రీంకోర్టు మరియు స్థానిక సంస్థలు కీలక చర్యలు తీసుకుంటున్నాయి. వీధి కుక్కల సమస్య ముఖ్య అంశాలు: దాడులు - మరణాలు: వీధి కుక్కల దాడుల్లో చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు, ప్రజల భద్రతకు ముప్పుగా మారాయి. శుక్రవారం రోజున బూజనూరు గ్రామంలో వీధి కుక్కల దాడికి పాల్పడంతో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి తీవ్ర గాయాలతో గాయపడ్డ విద్యార్థిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇందుకు సంబంధించిన ఘటన గతంలో ప్రజలపై దాడులకు తెగబడుతున్నాయి. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు (2025): వీధి కుక్కలకు బహిరంగంగా ఆహారం పెట్టొద్దని, అవాంఛనీయ ఘటనలు జరిగితే స్థానిక సంస్థలు, ఆహారం పెట్టేవారు బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. నియంత్రణ చర్యలు: వీధి కుక్కల జనాభాను తగ్గించడానికి, వాటికి వ్యాక్సిన్లు వేయడం మరియు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయడం అత్యంత ప్రభావవంతమైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. చట్టపరమైన పరిమితులు: జంతువులను చంపడం చట్టవిరుద్ధం, కాబట్టి వాటిని దయతో నియంత్రించాలని, ముఖ్యంగా రేబీస్ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని చట్టాలు చెబుతున్నాయి. ఇప్పటికైనా మండల అధికారులు పశు వైద్య సిబ్బంది దీనిపైన ప్రత్యేక ప్రయత్నం చేయవలసిందిగా చిన్నారుల ప్రాణాలు కాపాడవలసిందిగా గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు కోరుకుంటున్నారూ.

# విద్యా వారోత్సవాలలో భాగంగా కేసముద్రం స్టేషన్ హైస్కూల్లో గ్రంథాలయ దినోత్సవం

**కేసముద్రం, మే 15**



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలలో ఐదవరోజు గ్రంథాలయ దినోత్సవం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రస్తుత రోజుల్లో పుస్తక పఠనము చాలా అత్యంత అవసరమని, తద్వారా జ్ఞాన సంపాదన చేసుకోవచ్చున్నారు. లక్ష్య సాధనకు పుస్తక పఠనం అత్యంత ఆవశకం అన్నారు. సెల్ ఫోన్ కు తక్కువగా అడిక్ట్ కావాలని, ఎక్కువగా పుస్తక పఠనము, పేపర్ రీడింగ్, నానో సంబంధిత జర్నల్స్ చదవడం అలవాటు విద్యార్థి దశనుండే చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ ఛైర్ పర్సన్ సునీత వెంకన్న, ఆర్టీఏ సభ్యులు రావుల మురళి, ఎసిజిఇ మందుల శ్రీరాములు, డిఎస్ఓ బి.అప్పారావు, ఎ ఎస్ సి సంతోష్, ఎంఈఓ కాలేరు యాదగిరి, తహశీల్దార్ వివేక్, ప్రధానోపాధ్యాయులు బి రాజు, నరేందర్, ఏఏపిసి చైర్మన్ మంజుల, కౌన్సిలర్ లు అరుణ, వీరేష్, సుభద్ర, వల్లందాసు ఉమ, అయూబ్ ఖాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ అంటే పవిత్రత -తెలంగాణ శ్రీనివాస్ నాయక్

**కేసముద్రం, మే 15**



దశదినకర్మ అంటే పవిత్రత అని సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత, నర్సంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఇంటికన్నెలో వివిధ కార్యక్రమాలలో భాగంగా వర్ధిల్లి రమ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ప్రగాఢ సానుభూతి, శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో దశదినకర్మకు ప్రత్యేక స్థానం ఉందని, పరమపదించిన వ్యక్తులకు శాంతి చేకూర్చడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితో వారి ఇంటికి పవిత్రత చేకూరేలా ముక్కోటి దేవతలు ఆశీర్వదిస్తారని అన్నారు. ఆ సర్వోన్నతుడు కర్మ ఫలాన్ని బట్టి దశదిశలు మార్చే మహోన్నతుడని, అందుకే దశదినకర్మ పవిత్రత అని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

## పుస్తకం చదవండి జ్ఞానం పెంపొందించుకోండి.

## సమాజాన్ని వెలిగించండి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి**




**మహబూబాబాద్, మే 15**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో శుక్రవారం ఐదవ రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం చదవండి, జ్ఞానం పెంపొందించుకోండి, సమాజాన్ని వెలిగించాలన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని సంపాదించాలని, మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలని, మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో, గ్రంథాలయ పాఠకులకు కావలసిన వసతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని, పాఠకులు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని ప్రతి విద్యార్థి ఉన్నంత లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి.శ్రీలత, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మూర్తి, సీనియర్ పాఠకుడు టీవీ రామనర్సయ్య, డిఎస్ఓ అప్పారావు, ఏసిజి మందుల శ్రీరాములు, ఏఎస్సై సంతోష్, ముక్క లక్ష్మణరావు, నరసింగ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, గ్రంథ పాలకులు, జి.విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, యాదమ్మ, బాబా, పుస్తక ప్రియులు, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భోజ్ శాల కట్టడం ఆలయ సముదాయం : మధ్యప్రదేశ్ హైకోర్టు

**భోపాల్ : మే 15 పల్లె వెలుగు**

ధార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్ శాల/కమల్ మౌలా మసీదు కట్టడం ఆలయ సముదాయంగా మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రకటించింది. భోజ్ శాల ప్రాంగణంలో ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించిన 2003 నాటి ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) ఉత్తర్వును కూడా రద్దు చేసింది. మసీదు నిర్మాణం కోసం జిల్లాలో ప్రత్యేక భూమిని కేటాయించేందుకు ముస్లిం కమ్యూనిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సూచించింది. భోజ్ శాలలో సంస్కృత బోధనా కేంద్రం, సరస్వతి దేవీ ఆలయం ఉన్నట్లు గుర్తించామని కోర్టు పేర్కొంది. ఆలయం నిర్వహణ కోసం కేంద్రం ఎఎస్ఐ సూచనలు తీసుకోవాలని తెలిపింది. ధార్ జిల్లాలో ఎఎస్ఐ సంరక్షణలో ఉన్న కట్టడంపై వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. హిందువులు ఈ కట్టడాన్ని సరస్వతి దేవీ ఆలయంగా పేర్కొనగా, ముస్లిం వర్గం కమల్ మౌలా మసీదుగా పిలుస్తుండగా, జైనులు మధ్యయుగపు జైన దేవాలయంగా, గురుకులంగా వాదిస్తున్నారు. భోజ్ శాల కట్టడంపై వివాదం చెలరేగిన తర్వాత, 2003 ఏప్రిల్ 7న హిందువులు ప్రతి మంగళవారం పూజలు చేసుకునేందుకు, ముస్లింలు ప్రతి శుక్రవారం నమాజ్ చేసుకునేందుకు ఎఎస్ఐ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆ సముదాయంలో పూజలు చేసుకునే ప్రత్యేక హక్కులు తమకే కావాలని కోరుతూ ఈ ఉత్తర్వును హిందూ వర్గం హైకోర్టులో సవాలు చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 6న ఈ కేసుకు సంబంధించిన ఐదు పిటిషన్లు, ఒక రిట్ అప్పీల్ పై విచారణలను ప్రారంభించిన జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థిలతో కూడిన ఇండోర్ ధర్మాసనం మే 12న తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కట్టడాన్ని ఆలయంగా పేర్కొంటూ నేడు తీర్పు వెల్లడించింది.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు





**మక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ తరలింపుపై నిమగ్నమైన జిల్లా ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు.**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఎస్పీ డాక్టర్ శబరీష్ ల ప్రణాళిక, సమన్వయంతో ప్రత్యేక చర్యలు.**

**కేసముద్రం, మే 15 పల్లె వెలుగు**

ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు మక్కజొన్న 25 కేంద్రాలకు ప్రత్యేక అధికారులు, వరి ధాన్యం కొనుగోలు తరలింపు అంశాలపై క్షేత్రస్థాయిలో 18 మండలాలకు తహశీల్దారులను నియమించగా, గత రెండు మూడు రోజుల నుండి ధాన్యాన్ని తరలింపులో కలెక్టర్, అధికారులందరూ నిమగ్నమై గోదాం, రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. కొన్నిచోట్ల రైస్ మిల్లర్లు పోలీస్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకొని ధాన్యాన్ని, మక్కలను తరలిస్తున్నారు. శుక్రవారం కేసముద్రం తహశీల్దార్ గుండు వివేక్ సమక్షంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, కేసముద్రం మండల పరిధిలో గల అన్ని రైస్ మిల్లర్లతో తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్లకు సూచనలు అందజేస్తూ రైస్ మిల్లుకు ధాన్యంతో వచ్చిన లారీలు, వాహనాలను ఎటువంటి ఆలస్యం లేకుండా, ఏరోజు వచ్చిన వాహనాలను అదే రోజు అన్‌లోడ్ చేయాలి. అన్‌లోడింగ్ పూర్తైన అనంతరం సంబంధిత లారీ అక్నాలెడ్జ్‌మెంట్‌ను వారి ఆన్‌లైన్ ఓపిఎంఎస్ పోర్టల్‌లో వెంటనే కన్ఫర్మ్ చేయవలెను. ధాన్యంలో ఏవైనా డిఫెక్టులు గమనించిన యెడల సంబంధిత పిఏసిఎస్ సిఈఓ, సెంటరింగ్ ఇన్‌చార్జ్, తహశీల్దార్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, తేమశాతం చెక్ చేయకుండా వాహనాన్ని లోడింగ్ చేసి మిల్లుకు పంపిన తర్వాత, మిల్లు వద్ద క్వాలిటీ చెక్ చేశాక అక్కడ ధాన్యం తిరస్కరించబడినచో అట్టి సెంటర్ ఇన్చార్జి పైన కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. రైతులతో ధాన్యం డిఫెక్టివ్‌గా ఉన్నదని చర్చించరాదు. సంబంధిత విషయమై కేవలం సిఈఓ, సెంటరింగ్ ఇన్‌చార్జ్ తో మాత్రమే మాట్లాడాలని, ప్రక్రియ వేగవంతంగా, సక్రమంగా జరిగే విధంగా, ఎక్కువ హమాలీ వర్కర్లను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ ఎటువంటి ఆలస్యం లేకుండా సజావుగా జరిగే విధంగా సంబంధిత అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. వాహనాల డ్రైవర్లు అన్‌లోడింగ్ కొరకు మిల్లుకు వచ్చిన పిదప, వారు అందుబాటులో ఉండకుండా వాహనాన్ని అక్కడే పెట్టి వెళ్తున్నారని, వాహనాల డ్రైవర్లు మిల్లు వద్ద అక్కడే ఉండి అన్లోడింగ్ సమయంలో వారికి సహకరించాలని, అన్లోడ్ సమయంలో లేకపోవడం వలన మిగిలిన వాహనాలకు అంతరాయం కలిగి అన్లోడింగ్ ఇబ్బందిగా మారుతుందని తెలిపారు.

# మోసకారితనం –కంటితుడుపు చర్య కన్నా అధ్వానం

**మే 15 పల్లె వెలుగు**



రైతే దేశానికి వెన్నెముక అని ఘనంగా ప్రసంగాలు దంచే మోడీ ప్రభుత్వం, ఆచరణలో అన్నదాతలను అడుగడుగునా ఆశాభంగానికి గురిచేస్తోంది. పెట్టుబడులు, ఎరువుల ధరలు ఏటేటా 20 30 శాతానికి పైబడి పెరిగిపోతుంటే, కనీస మద్దతు ధరల ప్రకటన మాత్రం ఇంకా అరకొరగానే అఘోరిస్తోంది. బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం 13 రకాల పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు కంటితుడుపు చర్య కన్నా అధ్వానం. వాస్తవ పరిస్థితుల పట్టింపు లేకుండానే ఏదో తూతూమంత్రపు తంతుగా ఉంది. రెండు వారాల క్రితం ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిన లెక్కలు తాజాగానే ఉన్నాయి. ఆ భారాన్ని తట్టుకునే స్థాయిలోనైనా పంటలకు కనీస మద్దతు లేకపోవటం రైతుల పట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని, నిర్వాచీతనాన్ని తేటతెల్లం చేస్తోంది. 2026-27 సీజనుకు గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు క్షేత్రస్థాయి పరిశీలనను గానీ, రైతు సంఘాల విజ్ఞప్తులను గానీ కొంతమాత్రంగానైనా ప్రతిబింబించటం లేదు. గతేడాదితో పోలిస్తే ఎరువులు, పురుగుల మందుల ధరలు 30 శాతం దాకా పెరిగాయి. ట్రాక్టరు, ఇతర యంత్ర ఉపకరణాల నిర్వహణ వ్యయం, అద్దెలూ పెరిగాయి. త్వరలో డీజిలు ధర పెరగనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. అమెరికా సృష్టించిన యుద్ధ బీభత్సం ఇప్పటికే ఎరువులు, ఇతర సామగ్రి ప్రియం అయిపోవటానికి కారణమైంది. ఎల్ నినో పరిస్థితులు ఏర్పడి, ఈ ఏడాది వర్షపాతం తగిన స్థాయిలో ఉండకపోవొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రైతాంగం పట్ల ప్రేమ ఉన్న ఏ ప్రభుత్వమైనా ఏం చేయాలి? దేశంలో 60 శాతం గ్రామీణ ప్రాంతానికి ఆదరువుగా నిలుస్తున్న వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలవాలి. రైతుకు భరోసా ఇచ్చే సహాయ సహకారాల ప్రణాళికతో ముందుకు రావాలి. కానీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ రైతులను మార్కెట్టుకు, పరిస్థితులకు వదిలేసి, చోద్యం చూస్తున్నాయి. కాబట్టే, ఇప్పటికే యుద్ధం కారణంగా నెలకొన్న పరిస్థితులకు వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోయి, మన రైతులు దారుణంగా నష్టపోయారు. దానికి ముందు అమెరికా విధించిన టారిఫ్‌లకూ అన్నదాతలు బలయ్యారు. అప్పుడూ, ఇప్పుడూ మోడీ ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తోంది తప్ప, రైతులను ఆదుకునే ఆచరణకు పూనుకోలేదు. అలాంటి స్పృహ కొంత ఉన్నా, క్వింటా ధాన్యానికి గతేడాది కన్నా రూ.72లు మాత్రమే పెంచి, చేతులు దులుపుకొని ఉండేది కాదు. మొక్కజొన్నకు రూ.10 లు, పెసలుకు రూ.12 లు మాత్రమే విదిల్చి ఉండేది కాదు. కొన్ని పంటల ధరలు వందల్లో పెంపు కనిపిస్తున్నా, పెరిగిన ఖర్చుతో పోలిస్తే మద్దతు అనేది ప్రహసనంగానే అనిపిస్తోంది. నిజానికి ఆహార పంటల సాగు చాలా కాలంగా సంక్షోభంలో ఉంది. స్వామినాథన్ కమిషన్ సూచించిన మద్దతు ధర ఫార్ములా సి2 ప్లస్ 50 శాతం అనేది అమలు చేస్తే కొంతలో కొంత ఊరట. రైతు వివిధ రూపాల్లో పెట్టిన పెట్టుబడిని, ఇంటిల్లిపాది శ్రమను సాగు వ్యయంగా లెక్కించి, దానికి 50 శాతం జోడించి- పంట ధర నిర్ణయించాలనేది ఈ ఫార్ములా సారాంశం! పాలకులు దీనిని పట్టించుకోకపోగా, సాగు భారాన్ని మరింత పెంచే చర్యలు చేపడుతున్నారు. గతేడాది మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీకి బడ్జెట్లో కేటాయించిందే తక్కువ అనుకుంటే, ఆ తరువాత 16 వేల కోట్ల మేర నిధులకు కోత పెట్టింది. అలాగే, మద్దతు ధరల అమలుపై ఎలాంటి పర్యవేక్షణా చేపట్టకుండా మార్కెట్ శక్తుల ఇష్టానుసారానికి వదిలేస్తోంది. లోపభూయిష్టమైన, నిర్లక్ష్యపూరితమైన ఈ బాధ్యతారాహిత్యానికి కేంద్ర, స్వామినాథన్ కమిషన్ సూచించిన మద్దతు ధర ఫార్ములా సి2 ప్లస్ 50 శాతం అనేది అమలు చేస్తే కొంతలో కొంత ఊరట. అలాగే, మద్దతు ధరల అమలుపై ఎలాంటి పర్యవేక్షణా చేపట్టకుండా మార్కెట్ శక్తుల ఇష్టానుసారానికి వదిలేస్తోంది. లోపభూయిష్టమైన, నిర్లక్ష్యపూరితమైన ఈ బాధ్యతారాహిత్యానికి కేంద్ర, స్వామినాథన్ కమిషన్ రైతు వివిధ రూపాల్లో పెట్టిన పెట్టుబడిని, ఇంటిల్లిపాది శ్రమను సాగు వ్యయంగా లెక్కించి, దానికి 50 శాతం జోడించి- పంట ధర నిర్ణయించాలనేది ఈ ఫార్ములా సారాంశం! పాలకులు దీనిని పట్టించుకోకపోగా, సాగు భారాన్ని మరింత పెంచే చర్యలు చేపడుతున్నారు. గతేడాది మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీకి బడ్జెట్లో కేటాయించిందే తక్కువ అనుకుంటే, ఆ తరువాత 16 వేల కోట్ల మేర నిధులకు కోత పెట్టింది. అలాగే, మద్దతు ధరల అమలుపై ఎలాంటి పర్యవేక్షణా రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ స్వస్తి పలకాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయోత్పత్తులకు పెద్దఎత్తున రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చి ముందుకు సాగుతుంటే, భారత రైతాంగానికి అప్పుడూ, ఇప్పుడూ మోడీ ప్రభుత్వం కళ్లప్పగించి చూస్తోంది తప్ప, రైతులను ఆదుకునే ఆచరణకు పూనుకోలేదు. అలాంటి స్పృహ కొంత ఉన్నా, క్వింటా ధాన్యానికి గతేడాది కన్నా రూ.72లు మాత్రమే పెంచి, చేతులు దులుపుకొని ఉండేది కాదు. మొక్కజొన్నకు రూ.10 లు, పెసలుకు రూ.12 లు మాత్రమే విదిల్చి ఉండేది కాదు. కొన్ని పంటల ధరలు వందల్లో పెంపు కనిపిస్తున్నా, పెరిగిన ఖర్చుతో పోలిస్తే మద్దతు అనేది ప్రహసనంగానే అనిపిస్తోంది. నిజానికి ఆహార పంటల సాగు చాలా కాలంగా సంక్షోభంలో ఉంది. స్వామినాథన్ కమిషన్ సూచించిన మద్దతు ధర ఫార్ములా సి2 ప్లస్ 50 శాతం అనేది అమలు చేస్తే కొంతలో కొంత ఊరట. రైతు వివిధ రూపాల్లో పెట్టిన పెట్టుబడిని, ఇంటిల్లిపాది శ్రమను సాగు వ్యయంగా లెక్కించి, దానికి 50 శాతం జోడించి- పంట ధర నిర్ణయించాలనేది ఈ ఫార్ములా సారాంశం! పాలకులు దీనిని పట్టించుకోకపోగా, సాగు భారాన్ని మరింత పెంచే చర్యలు చేపడుతున్నారు. గతేడాది మోడీ ప్రభుత్వం ఎరువుల సబ్సిడీకి బడ్జెట్లో కేటాయించిందే తక్కువ అనుకుంటే, ఆ తరువాత 16 వేల కోట్ల మేర నిధులకు కోత పెట్టింది. అలాగే, మద్దతు ధరల అమలుపై ఎలాంటి పర్యవేక్షణా చేపట్టకుండా మార్కెట్ శక్తుల ఇష్టానుసారానికి వదిలేస్తోంది. లోపభూయిష్టమైన, నిర్లక్ష్యపూరితమైన ఈ బాధ్యతారాహిత్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ స్వస్తి పలకాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయోత్పత్తులకు పెద్దఎత్తున రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చి ముందుకు సాగుతుంటే, భారత రైతాంగానికి భారాల ముకుతాడు వేయటం దారుణం. దేశ సౌభాగ్యానికి, ఆరోగ్యానికి రైతు ఒక కీలకమైన పాత్రధారి అని గుర్తించి, వ్యవసాయ రంగాన్ని బలంగా నిలబెట్టటానికి చిత్తశుద్ధితో వ్యవహరించాలి. గట్టి చేతలు లేని ప్రతి వట్టి మాటా

# ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కాగ్ వెల్లడించిన నిజాలు

**మే 15 పల్లె వెలుగు**

గతవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ 2025-26 ఆర్థిక సంవత్సరం నికర ఆదాయ వ్యయాల వివరాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి కావస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, ప్రభుత్వ ఆర్థిక పని తీరు, దాని శక్తి సామర్థ్యాల గురించి ప్రభుత్వం ఎంత గొప్పగా ప్రచారం చేస్తున్నా కాగ్ వెల్లడించిన రెండేళ్ల ఆదాయ వ్యయాల గణాంకాలు చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉన్నట్లు వెలడవుతున్నది. స్థూల ఉత్పత్తి, సంపద పెరుగుతున్నా దానికి అనుగుణంగా ప్రభుత్వ రాబడులు రావడం లేదన్నది స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి 2024-25లో రూ.2.50 లక్షల కోట్లు, 2025-26లో రూ.2.55 లక్షల కోట్లు ఆదాయం (రాష్ట్ర సొంత ఆదాయ వనరులు, కేంద్రం నుండి పన్నుల వాటా, గ్రాంట్లు, అప్పులు కలిపి) సమకూరింది. ఇందులో రాష్ట్రం సొంత పన్నులు, పన్నేతర ఆదాయాలు రెండేళ్లలో వరుసగా రూ.లక్షా 11 వేల కోట్లు, రూ.లక్షా 17 వేల కోట్లు మాత్రమే వచ్చింది. బడ్జెట్ ప్రతిపాదిత అంచనాల్లో 81 శాతానికి మించి స్థూల ఆదాయ రాబడులు రాలేదు. రాష్ట్ర వృద్ధి రేటు రెండంకెల స్థాయికి పెరిగింది, రాష్ట్ర స్థూల ఉత్పత్తి గతేడాది రూ.18 లక్షలకు పైగా చేరిందని అంచనా వేశారు. ఈ రెండిటి చుట్టే రాష్ట్ర ప్రభుత్వం జపం చేస్తున్నా దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం మాత్రం పెరగడం లేదు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జి.ఎస్.డి.పి)లో రాష్ట్ర ఆదాయం 7 శాతానికి మించి రెండేళ్లలో రాలేదు. దీనికి ఒక ముఖ్యమైన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున పెట్టుబడిదారులకు పన్నులు, ఇతర అనేక రూపాల్లో రాయితీలు ఇవ్వడం వల్ల స్థూల ఉత్పత్తి పెరిగినా, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం దానికి అనుగుణంగా పెరగటం లేదు. రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత భారీగా జీఎస్టీ, అమ్మకపు పన్ను, విద్యుత్ చార్జీల రాయితీలు పెట్టుబడిదారులకు 10 నుండి 15 ఏళ్ల పాటు ఇస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం కూడా ఈ రాయితీలు ఇచ్చింది. వివిధ పేర్లతో వేల కోట్ల విలువ చేసే రైతుల భూములను కూడా బలవంతపు భూసేకరణ చేసి ప్రైవేట్ పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెడుతున్నది. కంపెనీలకు ఎకరం 99 పైసలకే భూమి కేటాయిస్తున్నారు. సోలార్, పవన, హైడ్రో విద్యుత్ పేర కంపెనీలకి వేల ఎకరాలు ధారాదత్తం చేస్తున్నారు. దీనివల్ల ప్రతి ఏడాది వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానా కోల్పోతున్నది. అలాగే చౌకగా భూమి పొందిన సంస్థలకు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలు, నాలా వంటి చార్జీలను కూడా మినహాయిస్తున్నారు. ఉదాహరణకు ఇటీవల ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేస్తున్న ఆర్సెలాల్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్లను పరిశీలిద్దాం. ఈ రెండు పరిశ్రమలకు 15 ఏళ్లు పాటు రాష్ట్ర జీఎస్టీ మినహాయిస్తున్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానా ఏడాదికి టర్నోవర్‌లో 18 శాతం చొప్పున పన్ను ఆదాయం కోల్పోతున్నది. విశాఖ స్టీల్‌ప్లాంట్ 55 లక్షల టన్నుల ఉత్పత్తి టర్నోవర్‌కి ఏడాదికి సుమారు జీఎస్టీ కింద రాష్ట్రానికి రూ.2400 కోట్లు పన్ను చెల్లిస్తున్నది. మిట్టల్ స్టీల్‌ప్లాంటు మొదటి దశ 73 లక్షల లక్షల టన్నుల సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారు. ఉత్పత్తి ప్రారంభమైతే దాని టర్నోవర్ మీద సుమారు ఏడాదికి రూ.3800 కోట్లు జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. సామర్థ్యం రెండు లక్షల 20 వేల టన్నులకు పెరిగితే అప్పుడు రూ.11400 వేల కోట్లకు పైగా ఏడాదికి జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది.




కానీ మిట్టల్ స్టీల్‌పాంట్ వల్ల రాష్ట్ర ప్రభుత్వ 15 ఏళ్ల కాలంలో మొదటి దశ ఉత్పత్తిలోనే (విస్తరణ కాకుండా) ప్రభుత్వం సుమారు రూ.57 వేల కోట్లు ఒక్క జీఎస్టీ రూపంలోనే నష్టపోతుంది. గూగుల్ డేటా సెంటర్ వల్ల కూడా ఇంతకన్నా ఎక్కువే ప్రభుత్వ ఖజానా కోల్పోతుంది. అదే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రస్తుత సామర్థ్యంలో రాబోయే 15 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్క జీఎస్టీ రూపంలో సుమారు రూ.36 వేల కోట్లు చెల్లిస్తుంది. అంతే కాదు, విశాఖ స్టీల్‌ప్లాంట్ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే విద్యుత్‌కి యూనిట్‌కి 8 రూపాయల చొప్పున చెల్లిస్తున్నది. ఏడాదికి (సొంత విద్యుత్ ఉత్పత్తి మినహాయించి) సుమారు 1200 కోట్లు చెల్లిస్తున్నది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న డిస్కంలు లాభం పొందుతున్నాయి. ప్రజల గృహ అవసరాలకు, పేదలకు క్రాస్ సబ్సిడీ కింద తక్కువ రేట్లకే విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నాయి. మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభం అయితే ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను ఒక్క రూపాయికే సరఫరా చేయాల్సి వుంటుంది. దీనివల్ల ప్రభుత్వం ఏడాదికి మిట్టల్ స్టీల్‌కి సుమారు రూ.2400 కోట్లు రాష్ట్ర ఖజానా నుండి ఎదురు చెల్లించాల్సి వస్తుంది. అలాగే విశాఖ తర్లువాడ, రాంబిల్లి గూగుల్ డేటా సెంటర్లకు అయితే సుమారు 1650 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్ రూపాయి చొప్పున ప్రభుత్వం సరఫరా చేయాలి. దీనివల్ల రాష్ట్ర ఖజానా నుండి గూగుల్ సంస్థకి ప్రతి ఏడాది సుమారు రూ.5 వేల కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుంది. ఒప్పందం ప్రకారం ఈ రాయితీ అమలులో ఉన్న 15 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.75 వేల కోట్లు గూగుల్‌కి చెల్లించాల్సి వస్తుంది. గడిచిన రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పెట్టుబడుల ఒప్పందాలన్నీ ఇలాంటివే. అలాగే మినరల్, మైనింగ్‌ను విచ్చలవిడిగా కొల్లగొడుతున్నారు. ప్రతి ఏడాది వేల కోట్లు ప్రభుత్వం నష్టపోతున్నది. కేంద్ర బిజెపి కూటమిలో తెలుగుదేశం, జనసేన భాగస్వామ్యం ఉన్నా గడిచిన రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి అదనపు నిధులు రాలేదు. కేంద్ర పన్నుల నుండి రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన వాటా ఇవ్వటంలేదు. 2024-25లో రూ.40587 కోట్లు, 2025-26లో రూ.36869 కోట్లు మాత్రమే వచ్చాయి. కేంద్ర పన్నుల్లో 41 శాతం వాటా ఇవ్వాలి. నికరంగా 30 శాతానికి మించి రాష్ట్రానికి బదిలీ చేయడంలేదు. రెవెన్యూ లోటు గ్రాంట్లు ఎగ్గొట్టింది. కేంద్ర ప్రాయోజిత పథకాల గ్రాంట్లు చూస్తే ఏడాదికి రూ.20 వేల కోట్లు దాటలేదు. పైగా గత పదేళ్లలో ఈ నిధులు భారీగా కేంద్రం రాష్ట్రానికి కుదిస్తూ వస్తున్నది. ఇచ్చే వాటికి అనేక షరతులు విధించడంతో పాటు రాష్ట్ర వాటాను ఏకపక్షంగా పెంచేస్తున్నది. ఇటీవల గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాష్ట్ర నిధుల వాటాను 10 శాతం నుండి 40 శాతానికి పెంచేసింది. గ్రాంట్ల షరతుల వల్ల రెండేళ్లలో రాష్ట్రం రూ.10 వేల కోట్లకు పైగా నిధులు కోల్పోయింది. కేంద్ర బిజెపి నిధులపై చేస్తున్న దాడిపై రాష్ట్ర ప్రభుత్వం కనీసం నోరు మెదపటంలేదు. రెండోవైపు ప్రైవేటీకరణ విధానాలకు ముడి పెట్టి వడ్డీలేని దీర్ఘకాలిక రుణాలను రాష్ట్రాలకు ఎరేస్తున్నది. కూటమి ప్రభుత్వం ఈ రుణాలను తీసుకొని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. ప్రభుత్వ మొత్తం వ్యయంలో రెవెన్యూ వ్యయం భారీగా పెరిగిపోతున్నది. 2024-25లో ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చులో 92.17 శాతం, 2025-26లో 89.40 శాతం రెవెన్యూ వ్యయం కింద ఖర్చు చేసింది. ఇందులో అప్పులపై వడ్డీలకు 16.05 శాతం, ఉద్యోగుల వేతనాలకు 26.04 శాతం, రిటైర్ అయిన వారికి పెన్షన్‌కి 11.36 శాతం, సబ్సిడీల (సూపర్ సిక్స్ పథకాలకు మినహా)కు 11.53 శాతం చెల్లింపులు ప్రధానమైనవిగా ఉన్నాయి. ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల ఖర్చు బాగా పెరిగిపోతున్నదని గగ్గోలు పెడుతున్నది. రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో 90 శాతానికి ఈ ఖర్చు చేరిందని ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తున్నది. ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయడం లేదు. లక్షల సంఖ్యలో ఉన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచడం లేదు. ఉద్యోగుల వేతన సవరణకు పి.ఆర్.సి వేయటానికి నిరాకరిస్తున్నది. సామాజిక రంగాలకు నిధులు కోత పెడుతున్నది. సూపర్ సిక్స్ పథకాల్లో ఇంకా కొన్నిటి అమలు వాయిదా వేస్తున్నది. ప్రభుత్వం పైకి ఎన్ని మాట్లాడినా రోజువారీ ఖర్చులకు కూడా ఆపసోపాలు పడుతున్నది. రిజర్వ్‌బ్యాంక్ నుండి తాత్కాలిక అప్పులు, అడ్వాన్సులు (71, 107, 179 రోజుల పరిమితితో) సేకరించుకోలేకపోతే రోజు గడవని పరిస్థితి. గత ఏడాది స్పెషల్ డ్రాయింగ్ సదుపాయం, వేజ్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్‌ల కింద సుమారు లక్షా 72 వేల కోట్ల రూపాయలు తీసుకోవాల్సి వచ్చింది. వీటికి రూ.303 కోట్లు వడ్డీ చెల్లించింది. అంతేగాక పట్టణ, గ్రామ స్థానిక సంస్థల సొంత పన్నుల ఆదాయ వనరులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులను కూడా రాష్ట్ర తక్షణ ఖర్చులకు వినియోగించుకుంటూ సంస్థల అభివృద్ధిని దెబ్బతీస్తున్నది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్, పెన్షన్ వాటా నిధులు (ఎన్.పి.ఎస్) వంటి వాటిని కూడా తరలించుకు పోతున్నది. కార్మికుల ఒత్తిడితో తిరిగి భవన నిర్మాణ సెస్ బోర్డు పునరుద్ధరణ చేయాల్సి వచ్చింది. ఇక అప్పుల్లో గత వైసిపి ప్రభుత్వాన్ని మించిపోయింది. తీసుకొస్తున్న అప్పుల్లో ఎక్కువ భాగం పాత అప్పులపై వడ్డీలు, అసలు చెల్లించాల్సి వస్తున్నది. రాష్ట్ర మొత్తం అప్పు నేడు రూ. 7.11 లక్షల కోట్లకు చేరింది. ఇది రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 36 శాతానికి సమానం. ఇవిగాక బడ్జెటేతర అప్పులు (వివిధ కార్పొరేషన్‌లు చేసే అప్పులు) ఉండనే ఉన్నాయి. ఇవి రూ.లక్ష కోట్లకు పైగానే ఉన్నాయి. వీటిని బడ్జెట్ లెక్కల్లో చూపరు. ఇక రాజధాని అమరావతి నిర్మాణానికి ఇప్పటికే 50 వేల కోట్లు పైగా రుణం పొంది ఖర్చు చేస్తున్నారు. ఇవి కూడా బడ్జెట్ పద్దులో చూపరు. గత రెండేళ్లలో మొత్తం వ్యయంలో ప్రభుత్వం మూలధన పద్దు కింద ఖర్చు చేసింది కేవలం 6 శాతం (రూ.18,330 కోట్లు), 10.25 శాతం (రూ.26,018 కోట్లు) మాత్రమే. ప్రభుత్వ మూలధన వ్యయం అనేది రాష్ట్ర ప్రజల అభివృద్ధిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యవసాయం, నీటి పారుదల ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్యా, వైద్యం, మంచినీరు, విద్యుత్, రహదారులు, వెనుక బడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు వంటి వాటిపై కనీస స్థాయిలో నిధులు ఖర్చు చేయడం లేదు. బడ్జెట్లో రెండేళ్లలో కేటాయించిన నిధుల్లో సగానికి సగం కోతపెట్టారు. పైపెచ్చు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పి.పి.పి) పేర ఒక్కో రంగాన్ని ప్రైవేట్ సంస్థ లకు కట్టబెడుతున్నారు. ప్రజలను కేంద్రంగా పన్నుల భారాలను మోపుతున్నారు. చర్యలకు పాల్పడ్డారు. రాబోయే కాలంలో ప్రజల అభివృద్ధి నిధులు, ఆర్థిక హక్కులు, సబ్సిడీలు, సంక్షేమ పథకాలు వంటివి కోతకు గురయ్యే ప్రమాదం ముంచుకొస్తుంది.

# వచ్చే ఏడాది నుండి ఆన్ లైన్ లో నీట్ పరీక్ష



**న్యూఢిల్లీ : మే 15 పల్లె వెలుగు**

వచ్చే ఏడాది నుండి నీట్-యుజి పరీక్షను పూర్తిగా ఆన్ లైన్ లో (కంప్యూటర్ ఆధారితంగా) నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. నీట్-యుజి ప్రశ్నా ప్రతాల లీకేజీకి ప్రధాన కారణం ఓఎంఆర్ షీట్స్ ( ఆప్టికల్ మార్క్స్ రికగ్నిషన్ ) అని చెప్పుకొచ్చారు. నీట్ పరీక్షపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఓఎంఆర్ షీట్స్ కారణంగానే లీకేజీ జరుగుతోందని, పారదర్శకతను నిర్ధారించడానికి, వచ్చే ఏడాది నుండి నీట్-యుజీ పరీక్షను ఆన్ లైన్ లో నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థుల కష్టాన్ని ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. అలాగే నీట్ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్ టి ఎ) జూన్ 21న నిర్వహిస్తుందని అన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన అవకతవకలపై సిబిఐ సమగ్ర విచారణ జరుపుతుందని అన్నారు. ఇటువంటి అవకతవకలు మరోసారి జరగనివ్వమని, విద్యార్థులు చెల్లించిన ఫీజులను వాపసు ఇస్తామని అన్నారు. మరోసారి పరీక్ష రాసే విద్యార్థులు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన పరీక్ష కేంద్రాన్ని ఎంచుకునేందుకు కూడా ఎన్ టిఎ అనుమతిస్తుందని అన్నారు. అయితే ఎన్ టి ఎను రద్దు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

# కృష్ణ నగర్ రైతు బజారుకు కేంద్ర మంత్రి శంకుస్థాపన



**కృష్ణనగర్ ( గుంటూరు ) : మే 15 పల్లె వెలుగు**

కృష్ణ నగర్ లో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రైతు బజార్ భవనానికి కేంద్ర కమ్యూనికేషన్ల, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. పెమ్మసాని మాట్లాడుతూ ఉ. ముఖ్యమంత్రి మానస పుత్రిక రైతు బజారు అన్నారు. రూ.4 కోట్లు స్థలం విలువ కాగా, రూ.2 కోట్లతో భవనం నిర్మాణం జరుగుతుందన్నారు. 9 నెలలలో భవన నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. 30 డ్వాక్రా స్టాల్ లు, 60 రైతు స్టాల్ లు, 10 దుకాణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. రైతు బజారు నిర్మాణం పక్కాగా ఉండాలని, పార్కింగ్ వ్యవస్థ నిర్దిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు బజారు నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా చూడాలని, చుట్టుప్రక్కల నివాసాలకు ఎటువంటి అసౌకర్యం ఉండరాదని స్పష్టం చేశారు. శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజా మాట్లాడుతూ ఉ. అందరికీ అనుకూలమైన ప్రదేశంలో రైతు బజారు ఏర్పాటు కావడం ముదావహం అన్నారు. శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ ఉ. అభివృద్ధి పథంలో కూటమి నడుస్తుందన్నారు. రెండు అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతుందన్నారు. వంద స్టాల్ లు వస్తాయని చెప్పారు. మార్కెటింగ్ శాఖ నిర్వహణ చేస్తుందన్నారు. మరుగుదొడ్ల సౌకర్యం, పార్కింగ్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్రా అప్పారావు మాట్లాడుతూ ఉ. రూ. 2 కోట్ల వ్యయంతో రైతు బజారు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కూరగాయలతో పాటు పండ్లు, పూల మార్కెట్ ఏర్పాటుకు అవకాశం కల్పించాలన్నారు. మార్కెటింగ్ శాఖ సంచాలకులు శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, గాదె వెంకటేశ్వరరావు, పిల్లి మాణిక్య రావు తదితరులు పాల్గొన్నారు.

# 15 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ

**మే 15 పల్లె వెలుగు**

తెలుగు సినీ పరిశ్రమలో గత కొన్ని రోజులుగా పర్సంటేజీ విధానంపై నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాల మధ్య నడుస్తున్న వివాదానికి ఎట్టకేలకు ఒక ముగింపు లభించేలా కనిపిస్తోంది. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు డి. సురేశ్‌బాబు నేతృత్వంలో శుక్రవారం చలనచిత్ర వాణిజ్య మండలి కార్యాలయంలో థియేటర్ల ప్రతినిధులు, అగ్ర నిర్మాతలతో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమస్యను పరిష్కరించేందుకుగాను ఫిల్మ్ ఛాంబర్ 15 మంది సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐదుగురు నిర్మాతలు, ఐదుగురు డిస్ట్రిబ్యూటర్లు, ఐదుగురు ఎగ్జిబిటర్లతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ 15 మందితో కూడిన కమిటీ థియేటర్ల నిర్వహణ ఖర్చులు, వర్చువల్ ప్రింట్ ఫీజు , టికెట్ లాభాల వాటాలపై లోతుగా అధ్యయనం చేసి, రాబోయే రెండు నెలల్లో తమ తుది నివేదికను ఛాంబర్‌కు సమర్పించాల్సి ఉంటుంది. ఈ సమావేశం అనంతరం ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ, పరిశ్రమ క్షేమం కోసం అందరం కలిసికట్టుగా ఒక నిర్ణయానికి వచ్చామని తెలిపారు. రాబోయే రెండు నెలల్లో ఈ పర్సంటేజీ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభిస్తుందని, అప్పటివరకు థియేటర్ల ప్రదర్శనలు, కొత్త సినిమాల విడుదలలు యథావిధిగా చేశారు. నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, చదలవాడ శ్రీనివాసరావు, సుప్రియ యార్లగడ్డ, స్రవంతి రవికిషోర్, మైత్రీ రవి, రాధా మోహన్, చెరుకూరి సుధాకర్, భోగవల్లి




బాపినీడు, సాహు గారపాటి, సతీష్ కిలారు, సూర్యదేవర నాగవంశీ, ఎస్.కె.ఎన్. (శ్రాఖచీ), రాజేష్ దండా, ధీరజ్ మొగిలినేని తదితరులు పాల్గొన్నారు. థియేటర్ ఎగ్జిబిటర్ల సంఘం తరపున విజయేందర్ రెడ్డి, శ్రీధర్ సహా పలువురు ప్రతినిధులు హాజరై తమ సమస్యలను ఛాంబర్ దృష్టికి తీసుకెళ్లారు.

## చింత చిగురుతో ఆరోగ్య ప్రయోజనాలు



ఈ సీజన్‌లో విరివిగా లభ్యమయ్యే చింత చిగురుతో ఎన్నో లాభాలున్నాయి. రుచికరమైన ఆహారంగానే కాక దీన్ని తినడం వల్ల ఆరోగ్యం కూడా చేకూరుతుంది. మలబద్దకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా బాగానే పనిచేస్తుంది. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచిది పెంచుతుంది. చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను తగ్గిస్తుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. దీనితో చేసిన వంటలను చిన్నారులకు తినిపిస్తే కడుపులో నులి పురుగుల సమస్య తగ్గుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇందువల్ల ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు ఉన్నాయి. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలున్నాయి. ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్ సమస్యలు తగ్గుతాయి. రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలున్నాయి.

## నాలుగవ వార్డుల్లో ఘనంగా ఎన్ ఎం డి ఫరూక్ జన్మదిన వేడుకలు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ & మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, నంద్యాల ఎమ్మెల్యే గౌరవనీయులు ఎన్ ఎం డి ఫరూక్ జన్మదిన వేడుకలు నంద్యాల నాలుగవ వార్డు టీడీపీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాదర్ భాష, టిడిపి మహిళా నాయకురాలు వహీదా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దియ్యాల రంగ ప్రసాదు , నంద్యాల బ్లడ్ బ్యాంకు ఎండి బ్లడ్ అచ్చు , కాళికాంబ దేవస్థానం చైర్మన్ బింకుమల్ల సుబ్బలక్ష్మయ్య , నాలుగవ వార్డు బిజెపి నాయకులు రమేష్ బాబు , నాలుగవ వార్డు టిడిపి సీనియర్ నాయకులు ఆయిల్ శ్రీహరి , హాజరై అత్యంత వైభవంగా ఫరూక్ జన్మదిన మును కేక్ కటింగ్ చేసి మంత్రి పై తమ అభిమానాన్ని, విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఎన్ఎండి ఫరూక్ చేసిన సేవలను కొనియాడుతూ నాయకులు మరియు కార్యకర్తలు జన్మదిన వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, టిడిపి నాయకులు ఖాదర్ భాష, మహిళా నాయకురాలు వహీదా, షఫీ ఉల్లా, మెహబూబ్, కలాం, వలి భాష, ఆనంద్, రఫీ మరియు నాలుగో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంద్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డి.ఫరూక్ కి 76వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్ కి 76వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు . ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ మంత్రి ఫరూక్ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో, ఆయువు ఆరోగ్యాలతో,ఎంతో ఉన్నత పదవులు ఆచరించాలి అని ఆ దేవుడిని మనసారా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తాటికొండ మహేష్ బాబు, హిమామ్ హుస్సేన్, వడ్డే నాగేంద్ర, కోటీశ్వరుడు, రాఘవేంద్ర తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ ధరలను రద్దు చేయాలంటూ సిపిఎం వినూత్న నిరసన

**విజయవాడ : మే 15 పల్లె వెలుగు**




విజయవాడ : పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను రద్దు చేయాలని, పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గేంత వరకు దేశమంతా సిపిఎం పోరాటం కొనసాగిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీ నాథ్ అన్నారు. శుక్రవారం విజయవాడ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న పెట్రోల్ బంకు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పెట్రోల్ బంకు వద్ద పెద్దఎత్తున ప్రజలతో కలిసి నినాదాలతో నిరసన తెలుపుతూ రిక్షా బండికి మోటార్ సైకిల్ ను కట్టి లాగుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీ నాథ్ మాట్లాడుతూ ఒ. కేంద్ర ఎన్డిఎ ప్రభుత్వం పెట్రోల్ పై 3.30పై, డీజిల్ పై 3.14పై పెంచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ లీటరు 112.50పై, డీజిల్ రూ.101 చేరిందని తెలిపారు. దీనివలన దేశంలో ఉన్న నిత్యావసర సరుకుల ధరలు అన్ని పెరిగిపోతాయన్నారు. రైతాంగం దెబ్బతింటుందని, రవాణా రంగం కుదేలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిన్నటి వరకు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముందు ఒక్క నయాపైసా పెట్రోల్, డీజిల్ పై పెంచబోమని మోడీ, బీజేపీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడం అయిపోగానే ధరలు పెంచి ప్రజలకు నమ్మక ద్రోహం చేసిందని మండిపడ్డారు. పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితులను అడ్డం పెట్టుకుని మోడీ ప్రభుత్వం ఈ కుట్రలు పన్నుతుందన్నారు. ధరల పెంపు ఈ దశలో జరిగింది కాదనీ, నిన్న, మొన్న హైదరాబాద్ లో పొదుపు చేయాలని మాట్లాడటం వెనుక అంతర్యం ఈ ధరలు పెంచేందుకు ప్రజలను మానసికంగా సిద్ధం చేయడం కోసమేనని అన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ పై కేంద్రం 21/- టాక్స్, రాష్ట్ర టాక్స్ 25/- వసూళ్ళు చేస్తుందన్నారు. రూ.45-46 పెట్రోల్, డీజిల్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూళ్ళు చేస్తున్నాయన్నారు. ఈ పన్నులు తగ్గించుకోకుండా ప్రజల జేబులు కొట్టి ప్రభుత్వ ఖజానా నింపుకుంటుందన్నారు. 12 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వానికే రూ.30 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ఆ డబ్బు ఖర్చు చేయాలని కోరారు. ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బు ఖర్చు చేయకుండా ప్రజలపై భారం ఎందుకు వేస్తున్నారు అని ప్రశ్నించారు. ట్రంప్, అమెరికాకు మోడీ లొంగిపోయారని విమర్శించారు. రష్యా నుండి చౌకగా ఆయిల్ వస్తుంటే కొనుగోలు ఆపేశారని, ఇరాన్ దగ్గర చౌకగా ఆయిల్ వస్తుంటే అమెరికాకు మద్దతు తెలుపుతారు అని ధ్వజమెత్తారు. అమెరికాకు లొంగిపోయి దాని భారాన్ని ప్రజలపై వేస్తున్నారని అన్నారు. ఇదే బిజెపి దేశభక్తి. వారి లొంగుబాటు భారం ప్రజలపై వేస్తున్నారు అని దుయ్యబట్టారు. ఇప్పటికే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, వారు మాత్రం కోట్ల రూపాయలను ఖర్చులు చేస్తూ ప్రజలకు నీతి సూత్రాలు చెబుతున్నారు అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న పాలక పార్టీలు ఎన్డిఎ లో భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా నోరువిప్పి రాష్ట్ర ప్రజల తరపున మాట్లాడాలన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు రద్దు చేయాలని కోరారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గేంత వరకు దేశమంతా సిపిఎం పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, జిల్లా నాయకులు ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, సుప్రజ, కమల నగర కార్యదర్శులు సత్యబాబు, బి.రమణారావు, పి.కృష్ణ, నేతలు కే.దుర్గారావు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# క్రూయిజ్ షిప్‌లో నోరో వైరస్ కలకలం -ఫ్రాన్స్‌లో నిలిపివేత

**బోర్డెక్స్: మే 15 పల్లె వెలుగు**




విహార షిప్‌లో వరుసగా వైరస్‌లు వ్యాపిస్తున్న ఘటనలు పర్యాటకులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా 'యాంబిషన్' అనే క్రూయిజ్ షిప్‌లో నోరోవైరస్ వ్యాప్తి చెందడంతో ఫ్రాన్స్‌లో కలకలం రేగింది. సుమారు 1700 మంది ప్రయాణికులు, సిబ్బందితో బెల్‌ఫాస్ట్ నుంచి స్పెయిన్‌కు వెళ్తున్న ఈ నౌకను, వైరస్ భయంతో ఫ్రాన్స్‌లోని బోర్డెక్స్ పోర్టులో అధికారులు నిలిపివేశారు. అస్వస్థతకు గురైన 50 మంది ప్రయాణికులు : నౌకలోని సుమారు 50 మంది ప్రయాణికులు వాంతులు, విరేచనాల వంటి లక్షణాలతో అస్వస్థతకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన ఫ్రెంచ్ ఆరోగ్య అధికారులు నౌకను తాత్కాలికంగా క్వారంటైన్ చేశారు. వైద్య బృందాలు సేకరించిన నమూనాలను పరీక్షించగా, ఇది నోరోవైరస్ అని నిర్ధారణ అయింది. వైరస్ సోకిన వారి నౌకలోనే ఐసొలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. అయితే, ఎలాంటి లక్షణాలు లేని మిగిలిన ప్రయాణికులను నౌక నుంచి దిగేందుకు అధికారులు అనుమతించారు. వృద్ధుడి మరణంపై స్పష్టత : మే 10న నౌకలో 92 ఏళ్ల వృద్ధుడు మరణించినట్లు నౌక యాజమాన్య సంస్థ 'అంబాసిడర్ క్రూయిజ్ లైన్' ధృవీకరించింది. అయితే, అతడి మరణానికి ఈ వైరస్ వ్యాప్తికి ఎలాంటి సంబంధం లేదని సంస్థ స్పష్టం చేసింది. మృతుడికి వైరస్ లక్షణాలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. హంటా వైరస్‌తో సంబంధం లేదు : ఇటీవల మరో నౌకలో వ్యాపించిన హంటా వైరస్‌కు, ప్రస్తుత నోరోవైరస్ ఘటనకు ఎటువంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం నౌకలో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు, బాధితులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు క్రూయిజ్ సంస్థ వెల్లడించింది. వరుస ఘటనల నేపథ్యంలో క్రూయిజ్ ప్రయాణాల్లో పారిశుద్ధ్యంపై పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం

**ఆదాయ వనరుల పెంపుపై ప్రత్యేక దృష్టి**

**గ్రామాభివృద్ధితోనే జీవన ప్రమాణాల మెరుగుదల**

**సమన్వయంతో ఆదర్శ గ్రామాల నిర్మాణం పిలుపు**

**సూర్యాపేట, మే 15 పల్లె వెలుగు**



స్థానిక సంస్థలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక సంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. సూర్యాపేటలో నిర్వహించిన తూర్పు తెలంగాణ ప్రాంతీయ స్థానిక సంస్థల సదస్సులో ఆయన పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకుండా స్థానిక సంస్థలు తమ సొంత ఆదాయ వనరులను పెంచుకోవాలని సిరిసిల్ల రాజయ్య సూచించారు. ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలంటే స్థానికంగా లభించే అవకాశాలను సమర్థంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.(అనవసర ఖర్చులను తగ్గించి ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనపై నిధులు వెచ్చించాలని ఆయన సూచించారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. పన్ను వసూళ్లు, ప్రకటనలు, వాణిజ్య సముదాయాల ద్వారా ఆదాయ వనరులను విస్తరించాలని సూచించారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా, పచ్చదనం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య రాష్ట్ర ఆర్థిక సంఘం ఒక వారధిలా పనిచేస్తుందని సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం ప్రజా సంక్షేమానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే ఆదర్శ గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా, పచ్చదనం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య రాష్ట్ర ఆర్థిక సంఘం ఒక వారధిలా పనిచేస్తుందని సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం ప్రజా సంక్షేమానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, పచ్చదనం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య రాష్ట్ర ఆర్థిక సంఘం ఒక వారధిలా పనిచేస్తుందని సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం ప్రజా సంక్షేమానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, పచ్చదనం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య రాష్ట్ర ఆర్థిక సంఘం ఒక వారధిలా పనిచేస్తుందని సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం ప్రజా సంక్షేమానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ‘సర్’ దెబ్బ చూడండి చీఫ్ జస్టిస్ సర్

**మే 15 పల్లె వెలుగు**

బెంగాల్ ఎన్నికలలో విచ్చలవిడిగా ‘సర్’ తొలగింపుల ప్రభావం ఫలితాలపై చాలా వుందని అందరూ అనుకున్నదే. టి.ఎం.సి తప్పులు, మాఫియా పాలన వంటి ఇతర కారణాలతో పాటు ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయత కోల్పోయింది. తమాషా ఏమంటే ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఈ ‘సర్’ నీడలు ప్రసరిస్తూనే వున్నాయి. ముఖ్యమంత్రి సువేందు అధికారి కొత్త ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న వ్యక్తి ఎవరంటే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇవో)గా పనిచేసిన మనోజ్ అగర్వాల్ కావడం ఇందుకు నిదర్శనం. తాత్కాలిక సి.ఎస్ గా తీసుకున్న వ్యక్తి కూడా ఓట్ల తొలగింపులో కీలకంగా పనిచేసినవారే. ఇకపోతే ‘సర్’ ప్రక్రియపై ఎన్నికల ముందు సుప్రీం కోర్టులో విచారణ జరిగినపుడు గెలిచిన వారి అధికృత తొలగించిన ఓట్ల కంటే ఎక్కువగా వుంటే కోర్టుకు రండని అప్పట్లో సుప్రీంకోర్టు చెప్పింది. ఇప్పుడు ‘సర్’ ప్రక్రియ జరిగిన కనీసం 105 నియోజకవర్గాల్లోనే బిజెపి గెలిచింది. 35 స్థానాల్లో తమ ఓట్ల తేడా కన్నా ‘సర్’ తొలగింపులే అత్యధికంగా వున్నాయని ఓడిన తృణమూల్ ఇప్పుడు పిటిషన్ వేసింది. వాటిని విచారిస్తామని సిజెఐ సూర్యకాంత్ హామీ ఇచ్చారు. కానీ వాటిని మామూలు ఎన్నికల పిటిషన్లుగా దాఖలు చేయాలన్నారు. అందులో అక్రమాల కింద ‘సర్’ను కారణంగా చూపిస్తే విచారిస్తామన్నారు. అదలా వుంటే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలతో సహా దేశమంతటా ‘సర్’ మొదలవబోతున్నది. ఆలయంలో అణు ప్రకంపనాలు టైటిల్ చూసి ఇదేదో టెర్రరిస్టు వ్యవహారమనుకుంటే పోరబాటే. అంతకు మించిన




రసవత్తర రాజకీయ రహస్యం. మే 11వ తేదీన ప్రధాని మోడీ సోమనాథ్ ఆలయ పునురుద్ధరణ 75వ వార్షికోత్సవ వేడుకలకు వెళ్లారు. నిజానికి మొన్న ఎన్నికల విజయాల కొనసాగింపుగా అంతటా సోమనాథ అడ్వర్టయిజ్‌మెంట్లు దర్శమిచ్చాయి కదా. గజనీ మహ్మద్ దండయాత్రలో ధ్వంసమైన ఈ ఆలయ పునరుద్ధరణను అయోధ్యతో లింకు పెట్టి బిజెపి చెబుతుంటుంది. దీనికి నెహ్రూ అడ్డుపడ్డారని ప్రచారం చేస్తుంటుంది. ఆలయ పునరుద్ధరణ భక్తుల నిధులతో జరగాలిగానీ ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదని నెహ్రూ చెప్పారు. ఆ వేడుకకు అప్పటి రాజేంద్ర ప్రసాద్ వెళితే తప్పు సంకేతాలు ఇచ్చినట్టవుతుందని సూచించారు. నాటి ఆయన మాట ఎంత నిజమో నాడు సోమనాథ్‌లోనే ప్రారంభమైన అద్వానీ రథయాత్ర నుంచి మోడీ తాజా రాజకీయం వరకూ చెబుతున్నాయి. ఎ.బి.వాజ్‌పేయి ప్రధానిగా వుండగా మే 11, 13 తేదీల లోనే పోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించడం గురించి చెప్పడానికి మోడీ ఈ సందర్భం ఎంచుకున్నారు. తారీఖులూ దస్తావేజులూడఅని శ్రీశ్రీ అన్నట్టు ఆ యా ఘటనలనూ ఎవరి కోణంలో వారు గుర్తుచేస్తుంటారు మరి! ఆలయంలో అణుబాంబును కీర్తించడం అలాంటిదే కదా సీనియర్ దళపతి హర్ట్? దళపతి విజయ్ ఊహించినదానికన్నా అధికంగా రాజకీయ మద్దతు కూడగట్టుకుని పాలన ప్రారంభించేశారు. మాజీ సి.ఎం స్టాలిన్‌తో సహా రాజకీయ నేతలను కలిశారు. 700 పైగా మద్యం దుకాణాలను మూయించడం వంటి చర్యలు మొదలుపెట్టారు. సహ నటి త్రిష చుట్టూ అదే పనిగా కథలు ప్రసారమవుతున్న వేళ తన దగ్గర వేరే అధికార కేంద్రం ఏదీ వుండబోదని చెప్పేశారు. మరోవైపు తన ఆస్థాన జ్యోతిష్యుడైన రికీ రాడాన్ పండిట్‌ను ప్రత్యేక సలహాదారుగా నియమించడంతో విమర్శలు తెచ్చుకున్నారు. అయితే బల నిరూపణ తర్వాత ఉపసంహరించుకుని చక్కదిద్దుకున్నారు. వీటన్నిటి మధ్యనా సూపర్‌స్టార్ రజనీకాంత్ వార్త ఒకటి మీడియాను ఆకట్టుకుంది. ఏమంటే ఆయన విమానాశ్రయం నుంచి వస్తుంటే ఒక విలేకరి వెళ్లి విజయ్ సి.ఎం కావడంపై ఏమంటారని అడిగితే రజనీ నమస్కారం పెట్టి లాగించేశారట. ప్రమాణస్వీకారానికి ముందు ఫలితాలు రాగానే విజయ్‌తో సహా టివికె ఎమ్మెల్యేలందరికీ శుభాకాంక్షలు అంటూ చెప్పిన రజనీ తర్వాత రెండు డిఎంకెలను కలపడానికి రాయబారం నడిపారని ఒక వార్త. ఇక మోడీతో ఆయన ప్రత్యేక సంబంధాలు తెలిసినవే. నిజానికి దళపతి సినిమా రజనీది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ దర్శకుడుగా ఇళయ దళపతి చిత్రం తీసి తన కుమారుడికి ఆ టైటిల్ వచ్చేలా చమత్కారం చేశారు. రాజకీయాల్లోకి వస్తానంటూ రజనీ చాలా హడావుడి చేసి వెనక్కు తగ్గారు గానీడవిజయ్ చేసి చూపించాడని అందరూ అనడం తలైవర్‌ను చికాకు పెట్టిందేమోనని నెటిజన్ల వాక్కు.

# వైద్య విద్య కోర్సుల్లో విద్యార్థులతో చెలగాటం

**మే 15 పల్లె వెలుగు**

వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణాలకు ఆలవాలంగా మారడం గర్హనీయం. ఈ నెల 3న జరిగిన నీట్ యుజి 2026 పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని తేలడంతో పరీక్షను రద్దు చేసి, సిబిఐ విచారణకు జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్ టిఎ) ఆదేశించింది. పేపర్ లీక్, పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు అనవసరమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పరీక్షలకు 42 గంటల ముందే రాజస్థాన్‌లోని సీకర్‌లో వాట్సాప్ లో అందుబాటు లోకి వచ్చిన ‘అంచనా పేపర్- లో కెమిస్ట్రీ, బయాలజీ విభాగాల్లో 120 నుంచి 140 ప్రశ్నలు నీట్ పరీక్షలో వచ్చాయంటే పరీక్ష నిర్వహణలో డొల్లతనం వెల్లడవుతుంది. ఈ పేపర్‌లోని ప్రశ్నలు ప్రిపేరైన విద్యార్థులు 720 మార్కుల్లో 600 వరకు స్కోర్ చేసి ఉండవచ్చన్నది నిపుణుల మాట. ఈ నెల 1 నుండి అంచనా పేపర్ అభ్యర్థులకు చేరిందని, రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకూ విక్రయించారని అధికారులు గుర్తించి, పలువురు నిందితులను అరెస్టు చేశారు. దేశంలో వైద్య విద్య పట్టణ ప్రాంతాల్లోని ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాల వారికే అందుబాటులో ఉంది. సామాన్యులు వైద్య విద్య చదివించడం దాదాపు అసాధ్యమైన పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రతి




రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకునేది. 2017లో మోడీ ప్రభుత్వం కేంద్రీకరణ విధానాల్లో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టిఎ) తీసుకొచ్చి, రాష్ట్రాల పరిధిలో ఉన్న వైద్య విద్య ప్రవేశార్హత నీట్ లో భాగం చేశారు. అన్ని పరీక్షలను తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలన్న మోడీ ప్రభుత్వ విధానంతో లీక్ లు, అవకతవకలు షరా మామూలుగా మారిపోయాయి. నీట్ విధానం అన్యాయమని, ఈ విధానాన్ని రద్దు చేసి, వికేంద్రీకరించాలని దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. మోడీ అడుగులకు మడుగులొత్తుతున్న రాష్ట్రంలోని గత, ప్రస్తుత ప్రభుత్వాలు మిన్నకున్నాయి. దాదాపు 400 మందితో ఏర్పడిన ఎన్ టిఎ నీట్ సహా 46 పరీక్షలను సమన్వయం చేయాల్సి ఉండటం, అందులోనూ ఆర్‌ఎస్‌ఎస్, కమలం పార్టీ కుదురు నుంచి వచ్చిన అనర్హులు, అక్రమార్కులు భాగస్వాములు కావడం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది. నాలుగు సార్లు నీట్, ఒకసారి యుజిసి నెట్ లీక్ కావడమే ఇందుకు నిదర్శనం. 2024లో నీట్ యుజి పరీక్ష అవకతవకలపై బీహార్‌లో అరెస్టులు, సకాలంలో పేపర్ ఇవ్వకపోవడం వల్ల గ్రేస్ మార్క్ లు ఇవ్వాల్సి రావడం సహా ఎన్నో అంశాలు చర్చనీయాంశమయ్యాయి. పూర్తి భద్రతా ప్రోటోకాల్ పాటించామని, జిపిఎస్ ట్రాక్ చేసిన వాహనాలు, ఎ.ఐ నియంత్రిత సిసి టివి, బయోమెట్రిక్, 5 జి జామర్లు వంటి చర్యలు తీసుకున్నామని ఎన్ టిఎ చెబుతున్నా అక్రమాలు జరుగుతున్నాయంటేనేడ పేపర్ లీక్ మాఫియాను అరికట్టడంలో వైఫల్యం కనిపిస్తోంది. విద్యార్థుల కలలను భగ్నం చేసే పేపర్ లీక్ లను అడ్డుకోకపోగా, కనీసం నోరుమెదపని ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉండటం సిగ్గుచేటు. పరీక్షా పే చర్చ అంటూ విద్యార్థులతో చర్చించే ప్రధానికి ఏటా జరుగుతున్న పేపర్ లీక్ లపై నోరుపెగలడం లేదు. ఏళ్ల తరబడి అవిశ్రాంతంగా శ్రమించి సిద్ధమవుతున్న విద్యార్థులు మరోసారి మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులపై ఆర్థిక భారం, అనిశ్చితితో శిక్ష అనుభవిస్తున్నారు. వ్యవస్థ ఇన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంటే మోడీ కా గ్యారెంటీ ఏమైందనే ప్రశ్న ముందుకు వస్తోంది. పేపర్ లీక్ పై కేంద్రప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలి. బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలి.

# ప్రతి వాహనంపై కఠిన తనిఖీలు

**చెక్‌పోస్టుల సిబ్బందికి సీపీ కీలక ఆదేశాలు**

**అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

**కటాక్షపూర్ చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ**

**వరంగల్, మే 15 పల్లె వెలుగు**

పోలీస్ చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశించారు. గోవులతో పాటు మూగజీవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్షపూర్ పోలీస్ చెక్‌పోస్ట్‌ను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో



మాట్లాడారు. చెక్‌పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న రికార్డులు, విధి నిర్వహణ విధానంపై కూడా సీపీ ఆరా తీశారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సిబ్బందికి కల్పించిన ఎయిర్ కూలర్లు, మంచినీటి సౌకర్యాలను పరిశీలించారు. విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బందిలో కొందరు తనిఖీలు నిర్వహిస్తుండగా, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సిబ్బందికి కల్పించిన ఎయిర్ కూలర్లు, మంచినీటి సౌకర్యాలను పరిశీలించారు. విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సన్‌ప్రీత్ సింగమరికొందరు చెక్‌పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న రికార్డులు, విధి నిర్వహణ విధానంపై కూడా సీపీ ఆరా తీశారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సిబ్బందికి కల్పించిన ఎయిర్ కూలర్లు, మంచినీటి సౌకర్యాలను పరిశీలించారు. విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. విధుల్లో ఉన్న విశ్రాంతి తీసుకునేలా విధులు కేటాయించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి వాహనంతో పాటు కంటైనర్లను కూడా తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా నియంత్రణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో చెక్‌పోస్ట్ సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

# వాడరేవు జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆటో ఢీకొని ఇద్దరు వ్యక్తులు దుర్మరణం**

**విజయనగరం కాలనీ జాతీయ రహదారిలో ఘటన**

**మృతులు ఇద్దరు విజయనగర కాలనీ వాసులే**

**విజయనగర కాలనీలో విషాదం**

**చీరాల :**



చీరాల మండలం విజయనగర కాలనీ సమీపంలోని వాడరేవు జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న ముగ్గురు వ్యక్తులపై వేగంగా దూసుకొచ్చిన ఆటో ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. అందిన వివరాల మేరకు, విజయనగర కాలనీకి చెందిన తేళ్ళ పెద్ద లక్ష్మయ్య (68), రేణుమాల సుబ్బయ్య (60) మరియు చుండూరి వీరయ్య ముగ్గురు కలిసి ఉదయం పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. లక్ష్మయ్య సోషల్ వెల్ఫేర్ శాఖలో విశ్రాంతి ఉద్యోగి కాగా, సుబ్బయ్య హైవే అథారిటీలో ఇంజనీర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఈ సమయంలో బాపట్లకు చెందిన గోపి అనే ఆటో డ్రైవర్ చిలకలూరిపేటలో మిరపకాయలు దించి పర్చూరు నుంచి చీరాల వైపు వేగంగా ప్రయాణిస్తూ ముగ్గురిపైకి దూసుకెళ్లాడు. ఈ ఘటనలో లక్ష్మయ్య, సుబ్బయ్య అక్కడికక్కడే మృతి చెందగా, వీరయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ సీఐ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఘటన స్థలంలో విలపించిన తీరు అందరినీ కలచివేసింది. ఈ ఘటనతో విజయనగర కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇదే ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, హైవే అధికారులు సరైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# స్వచ్ఛ ఆంధ్రకు కలిసికట్టుగా కృషి చేయాలి: ఆర్డీఓ

**వేటపాలెంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ**



**చీరాల : మే 15 పల్లె వెలుగు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మరియు అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. శనివారం వేటపాలెం మండలంలోని గ్రామపంచాయతీలో నిర్వహించిన సాస ప్రోగ్రామ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కల్పిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి వేటపాలెం మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తోందని దీన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలన్నారు. గ్రామాల్లో శుభ్రత, పరిశుభ్రతను కాపాడటం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గీత, ఎంపీడీఓ ఎం రాజేష్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు దోగుపర్తి బాలకృష్ణతో పలువురు పాల్గొన్నారు.

# పాలకులకు పట్టని వ్యవసాయ కార్మికులు

**మే 15 పల్లె వెలుగు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టిలో అభివృద్ధి, సంక్షేమాల మాటలకు అర్థం మారింది. సంపన్నుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తున్నాయి. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు భూమి, నీరు, గాలి, భూగర్భ సంపద దోచిపెట్టడం కోసం పేదల నోళ్లు కొడుతున్నారు. ఊళ్ల నుండి ఖాళీ చేయిస్తున్నారు. గ్రామీణ కూలీలు ఏడాదికేడాది దుర్భర దారిద్ర్యం, పేదరికంలో కూరుకుపోతున్నా పాలకులకు కనిపించడంలేదు. వారి గురించి పట్టించుకునే తీరిక లేదు. ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 30వ మహాసభ మే 11, 12, 13 తేదీలలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జరుగుతున్నది. 1934లో నెల్లూరు జిల్లా అలగానిపాడులో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల సభ్యత్వం కలిగి గ్రామీణ పేదల కోసం పని చేసే అతి పెద్ద సంఘంగా అభివృద్ధి చెందింది. రానున్న కాలంలో విస్తృతమైన పోరాటాలు నిర్వహించడానికి ఈ మహాసభ సన్నద్ధమవుతున్నది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఎకరం భూమి లేని పేదలు కోట్లలో వుంటే, వేళ్ళ మీద లెక్కబెట్టగలిగే కొద్దిమంది కార్పొరేట్‌లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల ఎకరాల భూములను అతి చౌకగా అప్పగిస్తున్నాయి. కార్పొరేట్లకు తలొగ్గి భూమిని సరుకుగా మార్చి పేదల భూములను కొల్లగొట్టడానికి భూ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయి. కేంద్ర బిజెపి ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని బలహీనపరుస్తుంటే, మన రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ చట్టాన్ని సవరించి పేదల భూములను సోలార్ కంపెనీలకు, పెత్తందారులకు రెగ్యులర్ చేస్తున్నది. రకరకాల పేర్లతో ఈ కంపెనీలకు కోటాను కోట్లు రాయితీలు ఇస్తున్న కేంద్రం కోట్లమంది ఆకలి తీరడానికి కొంతైనా తోడ్పడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా పేదలు ఆలోచించకుండా, సంఘటితం కాకుండా వుండేందుకు మత విద్వేషాలను రెచ్చగొట్టి పేదల మధ్య ఘర్షణలను పెంచుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మత ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. తిరుపతి లడ్డు మొదలుకొని తాజాగా ఆకివీడు వరకు జరిగిన అన్ని సంఘటనల్లో ప్రభుత్వ ప్రధాన నేతలు మత సామరస్యానికి భగం చేసే విధంగా వ్యవహరించారు. ఈ పరిస్థితిని ఆర్ఎస్ఎస్ సంస్థలు ఉపయోగించుకుని వ్యవసాయ కార్మికుల్లో మతతత్వ భావాలను వ్యాప్తి చేసి లబ్ధి పొందాలని చూస్తున్నాయి. వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వచ్చాయి. యంత్రాల ప్రవేశం పెరగడంతో కూలీలకు పని దినాలు వేగంగా తగ్గిపోతున్నాయి. మరోవైపు గ్రామీణ నిరుద్యోగం పెరగడంతో పనిలో పోటీ పెరిగి 3 నుండి 4 శాతం కనీస వేతనాలు పడిపోయాయి. మహిళల వేతనాలు మరింత తగ్గాయి. వలసలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయం గిట్టుబాటు



కామ్రేడ్ కుడిపూడి రాఘవమ్మ - కామ్రేడ్ ముదాల రాజేష్ నగర్
అమలాపురం.

కాకపోవడంతో చిన్న, సన్నకారు రైతులు కొద్దిపాటి భూమి అమ్ముకొని కూలీలుగా మారుతున్నారు. 1970వ దశకంలో 100 మంది రైతులకు 33 మంది కూలీలు ఉంటే నేడు 100 మంది రైతులకు 121 మంది వుంటున్నారు. ఆహార భద్రత చట్టాన్ని కేంద్రం గాలికి వదిలేయడంతో 18 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలన్న పేదల డిమాండ్‌ను పట్టించుకోవడంలేదు. ఎప్పటికప్పుడు పెరిగే నిత్యావసర సరుకుల ధరలు ప్రస్తుత ఇరాన్ యుద్ధ పరిస్థితుల్లో భారీగా పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలోని 50 శాతానికి పైగా గ్రామీణ దళితవాడలకు రక్షిత మంచినీరు, కనీస మౌలిక సౌకర్యాలు, 70 శాతం మందికి సొంత మరుగుదొడ్లు లేవు. చట్ట ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో కేటాయించాల్సిన ఎస్సీ ఎస్టీల సబ్‌ప్లాన్ నిధుల్లో కోత, మళ్ళింపు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. దళితులపై దాడులు, అత్యాచారాలు కొనసాగుతూనే వున్నాయి. తెలుగుదేశం కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలు రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా (20 లక్షల మంది యువతకు ఉపాధి లేదా నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ. 1500 వంటివి) అమలు కాలేదు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, రుణ మాఫీ హామీ అమలుకు నోచుకోలేదు. డ్వాక్రా రుణాలు మంజూరు చేయడంలో రాజకీయ పక్షపాతం, సిబ్బంది అవినీతి పెరిగిపోయింది. ఒకవైపు ప్రభుత్వ నగదు బదిలీ పథకాలను కుదిస్తుండడం, మరోవైపు విద్య, వైద్యం ఖర్చులు పెరిగిపోతుండడంతో గ్రామీణ పేదలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. మైక్రోఫైనాన్స్ కంపెనీలు 20 నుండి 30 శాతం అధిక వడ్డీలతో పేదలను పీల్చుకు తింటున్నాయి. వారంతా ఈ సంస్థల ఒత్తిళ్ళను భరించలేక కూలీలు గ్రామాలను వదిలిపోవడమో, ఆత్మహత్యలు చేసుకోవడమో ఈ కాలంలో పెరిగింది. వీటి వల్ల పేదలకు ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సహాయం అందడంలేదు. పేదల కుటుంబాలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్రంగా దెబ్బ తీస్తున్న మద్యం అమ్మకాలను నియంత్రించకపోగా, యువతలో గంజాయి, మాదకద్రవ్యాల వాడకం పెరిగింది. ఈ పరిస్థితుల్లో గత మూడేళ్లలో వ్యవసాయ కార్మిక సంఘం తన శక్తి మేరకు పేదలను ఐక్యం చేస్తూ, సమస్యలపై పోరాటాలు నిర్వహించింది రకాల సమస్యలపై రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహించాము. భూమి, ఇళ్ళ స్థలాలు, నిర్వాసితులు, ఉపాధి హామీ, సామాజిక సమస్యలు, వైద్య, కనీస వేతనాలపై, స్థానిక సమస్యలు, స్మశాన సమస్యలు, పామాయిల్ కార్మికుల సమస్యలు, కరువు, సంక్షేమ బోర్డు, వర్ధంతి సభలు, భారత రాజ్యాంగ పరిరక్షణ, సంఘీభావ, అఖిల భారత సమ్మె కార్యక్రమాలు నిర్వహించాం. 19 జిల్లాల్లో 112 మండలాల్లో 123 కేంద్రాలలో 32,474 ఎకరాలలో భూ సంబంధిత పోరాటాల ద్వారా పేదలు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఉద్యమాలు కొనసాగుతున్నాయి. భూపోరాటాలతో పాటు వివిధ 32 ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సేకరిస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతరేకంగా రైతులు, వ్యవసాయ కార్మికులకు పునరావాసం కల్పించాలని 18 జిల్లాలో 55 మండలాల్లో 177 గ్రామాల్లో 1,02,077 ఎకరాలలో పోరాటాలు జరుగుతున్నాయి. పేదల భూరక్షణ కోసం సాధించుకున్న అసైన్డ్ చట్టాన్ని గత వైసిపి ప్రభుత్వం భూస్వాములకు అనుకూలంగా సవరణలు చేసి సుమారు 7 లక్షల ఎకరాలకు పైగా అనర్హులకు కట్టబెట్టింది. భూచట్టాలను మార్చి తిరిగి 7 లక్షల ఎకరాలు పేదలకు పంచుతామని అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం దీనికి విరుద్ధంగా దళితులకు, పేదలకు తీవ్రమైన ద్రోహం చేసింది. పేదల భూములు తిరిగి ఇవ్వకపోగా అసైన్డ్ చట్టాన్ని మరింత నిర్వీర్యం చేసి దళితుల భూములను సోలార్ కంపెనీలకు కట్టబెట్టడానికి చట్ట సవరణ చేసింది. రాష్ట్రంలో విజన్ 2047, పి4 పేరుతో లక్షలాది ఎకరాల పేదల భూములను బలవంతంగా లాక్కొని కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. ప్రశ్నించిన పేదలను, ప్రజాసంఘాల కార్యకర్తలను, వామపక్ష కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధం ప్రయోగిస్తోంది. ఏ చిన్న కార్యక్రమం చేసినా బైండోవర్ కేసులు పెడుతున్నది. అక్రమ భూసేకరణకు అడ్డుగా నిలిచిన అనకాపల్లి జిల్లా నాయకుడు అప్పలరాజును పి.డి చట్టం కింద అరెస్టు చేసి నిర్బంధించింది. కడప జిల్లా నాయకుడు పోలయ్యపై రౌడీషీటర్ కేసు నమోదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాల్లో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు 703 మందిపై 142 కేసులు పెట్టారు. భివృద్ధికి ఆమడ దూరంలో పల్లె జీవనం అరవై శాతంగా ఉన్న గ్రామీణ ప్రజల జీవన విధానం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నట్లు పంచాయితీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది. కనీస వసతులకు నోచుకోని పేదలు గ్రామీణ ప్రాంతంలో 50 శాతం ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది. ప్రధాని వికసిత్ భారత్, ముఖ్యమంత్రి స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ఈ పేదలకు స్థానం లేదా? గ్రామాల పరిస్థితులను సర్వే చేసి ఏ ప్లస్, ఏ,బి,సి,డి గ్రేడ్లుగా కేటాయించారు. దేశమంతటా రెండున్నర లక్షలకు పైగా గ్రామ పంచాయతీల స్థితిగతులను విశ్లేషిస్తే ఒక్క పంచాయతీ కూడా ఏ ప్లస్ గ్రేడ్ సాధించలేకపోవడం వికసిత్ భారత్ డొల్లతనం స్పష్టమవుతుంది. రెండున్నర లక్షల పంచాయతీల్లో ఏ గ్రేడ్ సాధించినవి కేవలం 3635. అంటే 1.45 శాతం మాత్రమే. ఇందులో తెలంగాణ 624, ఎ.పి 591 గ్రామాలు మాత్రమే ఉన్నాయి. దేశవ్యాప్తంగా 1.23 లక్షల పంచాయతీలు సి గ్రేడ్‌కు పరిమితమైతే ఇంకా అద్వాన్నంగా మరో 13 వేల పంచాయతీలు అత్యంత దిగువన డి గ్రేడ్‌కు పరిమితమైనాయి.

# మంగపేట బైరైటీస్ ను కాపాడుకుందాం

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన**

**తిరుపతి : మే 15 పల్లె వెలుగు**

'ఖనిజం ప్రజల సంపద కాపాడుకోవడం అందరి బాధ్యత' అని అఖిలపక్ష నేతలు పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఖనిజ సంపద మంగంపేట బైరైటీస్ ను కాపాడుకోవాలని జరుగుతున్న ఉద్యమంపై నిర్బంధాన్ని నిరసిస్తూ తిరుపతి యశోదా నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం సిఐటియు నేత ఎస్.జయచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థను పరిరక్షించాలని పోరాడుతున్న వారికి మద్దతు పలకాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఖనిజాన్ని లూటీ చేస్తున్న వారికి అండగా నిలబడటం దారుణమని, పోరాడుతున్న వారిపై నిర్బంధానికి పాల్పడటం శోచనీయమని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు రాయలసీమలో అత్యున్నతమైన పరిశ్రమ



మంగంపేట ఖనిజాభివృద్ధి సంస్థను మట్టి పాలు చేస్తూ, పుట్టపర్తిలో రాయలసీమను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తాం అంటూ, మన రాయలసీమ పేరుతో పత్రికలలో ప్రకటనలు చేయడం రాయలసీమ ప్రజలను వీటి వల్ల పేదలకు ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్థిక సహాయం అందడంలేదు. పేదల కుటుంబాలను ఆర్థికంగా, మన రాయలసీమ పేరుతో పత్రికలలో ప్రకటనలు చేయడంఆరోగ్యపరంగా తీవ్రంగా దెబ్బ తీస్తున్న మద్యం అమ్మకాలను నియంత్రించకపోగా, యువతలో గంజాయి, మాదకద్రవ్యాల వాడకం పెరిగింది. ఈ పరిస్థితుల్లో గత మూడేళ్లలో వ్యవసాయ కార్మిక సంఘం తన శక్తి మేరకు పేదలను ఐక్యం చేస్తూ, సమస్యలపై ముఖ్యమంత్రి అవమానించడం కాదా!? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంగంపేట బైరటీస్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ కందారపు మురళి మాట్లాడుతూ మంగంపేట బైరెటీస్ కు కోడూరు నియోజకవర్గ ప్రజలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. వేలాదిమంది ప్రజలకు తాామున్న చోటే తెల్ల బంగారం నిల్వలు ఉన్నాయని తెలియదని వివరించారు. తమ ఊరి అభివృద్ధికి ఈ మట్టితో తమకున్న బంధాన్ని వదిలిడ పరిశ్రమ అభివృద్ధికి ప్రజలు 'నేలను' ఇచ్చారని, నాటి ఆ త్యాగం వృథా అవుతుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. ఏడాదికి రూ.వెయ్యి కోట్లకు పైగా టర్నోవర్, వేలాది కుటుంబాలు పరిశ్రమను ఆధారం చేసుకుని సాగిస్తున్న జీవనం బుగ్గి పాలు అయిపోతే మౌనం వహించాలా అని అన్నారు.

# సాగులో ఉన్న వారందరిని రీసర్వేలో నమోదు చేయాలి : సిపిఐ(ఎం) డిమాండ్



చీడికాడ మండలం కోణాం రి సర్వేలో భాగంగా సాగులో ఉన్న వారందరికీ నమోదు చేసి గత రీ సర్వేలో జరిగిన తప్పులను సరిచేయాలని కోరుతూ కోణం సచివాలయం వద్ద సిపిఐ(ఎం) ఆందోళన చేపట్టింది. అనంతరం గ్రామ సచివాలయం సర్వేయర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు గంటా శ్రీరామ్, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోణం పంచాయతీలో 14 గ్రామాల్లో సుమారు 350 నుండి 400 వరకు గిరిజనులు, పేద రైతులు వాళ్ళ తాత తండ్రుల నుండి ఆ భూమిని సాగు చేసుకుని జీవనోపాది పొందుతున్నారని, వారందరికీ న్యాయం చేయాలని కోరారు. గత 60 సంవత్సరాల నుండి అనేకమార్లు అధికారులు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదని ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న రీసర్వే ద్వారా అయినా గత తప్పులను సరిచేయాలని కోరారు. ఏ భూములు ఎవరు సాగుదారులుగా ఉన్నారో వారందరికీ న్యాయం చేయాలని అన్నారు. న్యాయం జరిగేంత వరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, దుప్పు దాసు, చలుగు భీము నాయుడు, దారకొండ, బొబ్బరి నాగరాజు, చలుగు శ్రీనివాసరావు, గాలి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ డిమాండ్**




**మే 15 పల్లె వెలుగు**

నీట్ పరీక్షా పత్రం లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం అన్నమయ్య, విశాఖ, తిరుపతిలో విద్యార్థులు నిరసన తెలిపారు. పరీక్షా పత్రం లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని నినాదాలు చేశారు. తిరుపతిలోని ఎంఆర్ పల్లి సర్కిల్ ధర్నా చేపట్టారు . ఈ సందర్భంగా తిరుపతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు పవిత్ర, అక్బర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయి కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, సి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏర్పడిన నాటి నుండి పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ ప్రయత్నాలను కేంద్రం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎన్ టిఎను రద్దు చేసి, పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను నిరంతరం చాటుకుంటూనే ఉందని, నేడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాస్త్రీయత లేని, అసమర్థమైన కేంద్రీకరణ పరీక్షా నిర్వహణ బాధ్యతలను ఆయా రాష్ట్రాలకు అప్పజెప్పి, విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని కదిరి రోడ్డులో ధర్నా నిర్వహించారు. లీకేజీ ఘటనపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com